అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
మంగళవారం 11 ఏప్రిల్ 2023

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- భువనగిరిరూరల్

జిల్లా కేంద్రానికి చెందిన శ్రీఆర్‌కె హాస్పిటల్ , చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆ హాస్పిటల్ అధినేత డాక్టర్ చావ రాజకుమార్ కుమార్తె జావా ఆకృతి పుట్టినరోజు సందర్భంగా సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చావా ఫౌండేషన్ అధినేత చావా లింగారావు, సతీమణి చావా అనురాధ, డాక్టర్ చావా రాజ్ కుమార్, డాక్టర్ చావా పృధ్వితేజ్, ఆకృతి , చావ తారక్ నంద, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

చెక్కులు అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సోమవారం అందజేశారు. మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన ఉగ్గిడి అంజయ్యకు 33 వేలు, నిమ్మల అరవింద్‌కు 18 వేలు చెక్కులను అందజేశారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో ఆర్థిక సాయం మంజూరు అయినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవి నాయక్, జిల్లా నాయకులు వినోద్‌నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం మండలంలో ఇటుక బట్టీల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగా సాగుతోంది. పాఠశాలకు వెళ్లాల్సిన చిన్నారులు ఇటుక బట్టీల దారి పడుతున్నారు. పలకా బలపం చేత పటాల్సిన చిట్టి చేతులతో ఇటుకల తయారు చేపిస్తున్నారు. రోడ్డు పక్కనే బట్టీలు పెట్టడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. రోడ్డు అంత పొగతో కమ్ముకపోవడంతో వాహనదారులకు ఎటుపోవాలో అర్థంకాక తికమక పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు పక్కనే ఉన్న బట్టీలను తొలగించాలని కోరుతున్నారు.

బట్టీల్లో ... మగ్గుతున్న బాల్యం

- చిన్నారులతో పనిచేయించుకుంటున్న వైనం
- పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ఇటుక బట్టీలు
- రోడ్డు వెంటనే బట్టీల నిర్వహణ

నవతెలంగాణ -బొమ్మలరామరం

మండలంలోని మర్యాలగ్రామం నుండి చికటి మామిడి గ్రామం వరకు ఇటుక బట్టీలు రోడ్డు వెంట యథేచ్ఛగా సాగుతున్నాయి. ఇటుక బట్టీల్లో పనిచేసేందుకు యజమానులు ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను, వారి కుటుంబ సమేతంగా పనిచేసేలా ఒప్పందం చేసుకొని ఇక్కడికి తీసుకొస్తున్నారు. వీరిలో 14 ఏండ్లలోపు పిల్లలు ఉంటున్నారు. బట్టీల నిర్వాహకులు సంబంధిత శాఖల అధికారులకు ముడుపులు ముట్టజెప్పుతుండడంతో పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నా నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమని పలువురు చర్చించుకుంటున్నారు.



అక్రమంగా మట్టి తరలింపు

చెరువులలోని మట్టిని రాత్రి సమయాలలో అక్రమంగా బట్టీలకు తరలించి వాటితో ఇటుకలను తయారు చేస్తున్నారు. అధికారుల అండతో వ్యాపారిలది ఆడింది ఆటగా పాడిందే పాటగా సాగుతున్నది.రైతు వద్ద ఇటుకల వ్యాపారులు వ్యవసాయ భూమిని లీజ్‌కు తీసుకొని వ్యాపార పనులు చేపడుతున్నారు. పంటలు సాగుచేస్తున్న రైతులను మభ్యపెట్టి వారి పొలాల్లో ఇటుకలు తయారు చేస్తున్నారు. వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్‌ను తమ వ్యాపారానికి వాడుకుంటున్నా సంబంధిత అధికారులు స్పందించడంలేదు. గ్రామానికి 5కిలో మీటర్ల దూరంలో బట్టీలను ఏర్పాటు చేయాలనే నిబంధనలు ఉన్న గ్రామానికి కూతవేటు దూరంలోనే ఇటుక బట్టీలను ఏర్పాటు చేశారు. ఇటుక బట్టీలు కాల్చిన సమయంలో వెలువడే పొగతో ఉపిరి ఆడడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇటుక రూ.6 నుంచి రూ.8 వరకు విక్రయిస్తున్నారు. వర్షాకాలం ముగియడంతో ప్రస్తుతం 8 నెలల పాటు ఇటుక బట్టీల వ్యాపారం జోరుగా సాగుతుంది. మర్యాల నుండి చీకటిమామిడి వరకు, అక్కడినుండి మండల కేంద్రానికి రోడ్డు పక్కనే ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు సైతం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

కూలీలతో వెట్టి చాకిరి

ఇటుక బట్టీల్లో పనిచేసేందుకు ఒరిస్సా ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకొచ్చి వెట్టి చాకిరి చేపిస్తున్నారు. వారి వివరాలు కూడా కార్మిక శాఖ తెలపడం లేదు. కనీస వేతనాలు ఇవ్వకుండా రాత్రి పగలు వారితో పనులు చేయించుకుంటున్నారు. కార్మికులకు తాగునీరు, సరైన వసతులు వైద్యసాకారం వారి పిల్లలకు పాఠశాలలు వంటి వసతేల్లేవు.

బట్టీల పొగతో చస్తూ బతుకుతున్నాం

శ్రీనివాస్..చీకటిమామిడి గ్రామం



ఇటుక బట్టీలు కాల్చిన సమయంలో వెలువడే పొగతో శ్వాస సంబంధిత వ్యాధులు వస్తున్నాయి. రోడ్డు పక్కనే ఉండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు చోద్యం చేస్తున్నారు. ఇదే అదనంగా బట్టి నిర్వాహకులు రెచ్చిపోతూ విచ్చలవిడిగా బట్టీలు ఏర్పాటు చేస్తున్నారు. ఇటుక బట్టీలను ఊరుకు దూరంగా ఏర్పాటు చేయాలని అందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి.

నిరంతరం తనిఖీ చేపట్టాలి

రాక్యల శ్రీశైలం, సీపీఐ (ఎం) మండల కార్యదర్శి



ఇటుక బట్టీలను నిరంతరం అధికారులు తనిఖీ చేయాలి. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకపోతే యజమానులపై చర్యలు తీసుకోవాలి. రోడ్డు పక్కనే బట్టీల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, రోడ్డు పక్కనే బట్టీలు తొలగించాలి.వలస కార్మికులకు రక్షణ, భద్రత కల్పించాలి. లేబర్, రెవెన్యూ అటవీ, మైనింగ్, పొల్యూషన్, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వల్లనే బట్టీల యజమానులు విచ్చలవిడిగా బట్టీలు నిర్వహిస్తున్నారు.

అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పురపాలిక ప్రధాన రహదారి విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికారులను కోరారు. సోమవారం రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విస్తరణ పనులకు స్థానిక దుకాణాల యజమానులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. అభివృద్ధిలో నకిరేకల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దే కృషిలో భాగస్వాములు కావాలని కోరారు. విస్తరణలో భాగంగా రహదారిపైకి వచ్చిన దుకాణాలు, ఇళ్ల శ్లాబుల ముందు భాగాలను తొలగించేందుకు పుర సిబ్బందికి, విస్తరణ పనుల కాంట్రాక్టర్ సిబ్బందికి వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ



బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సోమవారం పరామర్శించారు. నిడమనూరు మండలంలో జరిగిన కులం దురంకార హత్య గురైన నవీన్ కుటుంబ సభ్యులను, సీపీఐ మండల కార్యదర్శి ఎండీ.సయ్యద్ కుమారుడు ఈతకు వెళ్లి చనిపోవడంతో అతని కుటుంబ సభ్యులను వేరువేరుగా పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకొని వారిని ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మాజీ వైస్ చైర్మెన్ మగ్గం పాషా, సీపీఐ నాయకులు లింగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్‌లో ప్రేమ... మేజరయ్యాక హత్య

- ఇది హత్య కాబడిన నవీన్ కథ
- దళితుడనే హత్యకు ప్లాన్
- పోలీసుల అదుపులో... నిందితులు?

నవతెలంగాణ - నిడమానూరు

వారు ఇద్దరు ఓకే గ్రామస్తులు చిన్నపటి నుండి తెలిసిన ముఖాలు. కులాల కుంపటి ఒకటుందని వారికి ఆ వయస్సులో తెలియదు. రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం నల్గొండ జిల్లా నిడమానూరు మండల పరిధిలోనీ గుంటిపల్లి గ్రామంలో జరిగిన కుల దురహంకార హత్యా గురుంచి అందరికీ తెలిసిన విషయమే. అయితే త్రిపురారం మండలం జీఅన్నారం గ్రామానికి చెందిన ఇరుగు నవీన్ (22) ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం అదే గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన యువతితో నవీన్ గత నాలుగేండ్ల ఎండ్ల కాలం నుండి ప్రేమలో ఉన్నాడు. అయితే ఇక్కడ నవీన్ ఆ యువతితో ప్రేమలో ఉన్నప్పటి సమయానికి అతనికి కేవలం 18 ఎండ్లు కాగా ఆ యువతికి కేవలం 16 ఏండ్లు మాత్రమే. నవీన్‌కు చదువు అబ్బాక పోగా మిర్యాలగూడ లోని ఒక కార్ మెకానిక్ షేడ్‌లో పని చేస్తున్నాడు. ఆ యువతి మాత్రం మిర్యాలగూడ లోనే ఓ కాలేజీలో ఇంటర్ మీడియెట్ ఈ ఏడాది పుర్తి చేసింది. గత నాలుగేండ్లుగా ఇద్దరు ప్రేమలో ఉండడం అమ్మాయి తల్లిదండ్రులకు నవీన్ దళితుడు కావడం వీరి ప్రేమ వ్యవహారం నచ్చలేదు. తమ బిడ్డను మర్చిపోవాలని ,లేకపోతే చంపుతామని నవీన్‌ను అనేక సార్లు హెచ్చరించారు. అయినప్పటికీ నవీన్‌లో మార్పు రాకపోవడంతో ఎలాగైన నవీన్ అంతమొందించాలని ప్లాన్ వేసిన కుటుంబ సభ్యులు ఆదివారం నవీన్ గింటిపల్లిలో ఉన్నాడని తెలుసుకొని అక్కడికి వెళ్లి నవీన్‌ను కత్తితో పొడిచి చంపారు. సోమవారం నవీన్ మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిర్వహించిన అనంతరం తన స్వగ్రామానికి మృతదేహాన్ని తీసుకొచ్చారు. గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు మధ్య మృతదేహాన్ని ఖననం చేశారు.



పోలీసుల అదుపులో... నిందితులు?

నవీన్‌ను హత్యా చేయాలని అదును కోసం చూస్తున్న అమ్మాయి బంధువులు గింటిపల్లిలో ఉన్నాడన్న సమాచారంతో మూడు ద్విచక్ర వాహనాలపై సుమరు 9 మంది కర్రలు కత్తులతో అక్కడికి చేరుకొని అతి దారుణంగా వెంబడించి పొడిచి చంపారు. అయితే వీరంతా అక్కడ నుండి పరిపోయినప్పటికీ ఓ రాజకీయ నేత సలహాతో పోలీసులకు లొంగిపోయినట్టు విశ్వసనీయ సమాచారం. దళితుడే కారణంగా హత్యకు పాల్పడిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల ఆధ్వర్యం లో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి అధ్వర్యంలో కేసును వేగంగా దర్యాప్తు చేపడుతున్నారు.

కోటి రూపాయల పనైనా క్షణాల్లో మంజూరు

- కులమతాలకతీతంగా అభివృద్ధి చేయడమే మంత్రి జగదీశ్‌రెడ్డి మార్క్
- ఇఫ్తార్ విందులో మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్టా కిశోర్



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజలు ఏదైనా కావాలని అడిగితే అది కోటి రూపాయల పని అయినా క్షణాల్లో మంజూరు ఇచ్చి రోజుల్లో పనులు పూర్తి చేసిన ఘనత రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి దక్కుతుందని మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్ అన్నారు. మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి 22వ వార్డులోని బిలాల్ మసీద్ వద్ద ముస్లిం సోదరులకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు.బర్లపెంట బజార్ చరిత్రలో ఎవరు ఇవ్వని విధంగా బిలాల్ మసీద్‌కు సీసీరోడ్డును ఏర్పాటు చేయడమే కాకుండా మసీదు అభివృద్ధికి ఎలాంటి పనులు కావాలన్నా సహకరిస్తానని హామీ ఇచ్చింది మంత్రి మాత్రమేనన్నారు.గత ప్రభుత్వాల హయాంలో ముస్లిం మైనార్టీలను పట్టించుకున్న నాథుడే లేడన్నారు.నేడు కులమతాలకతీతంగా ఎవరికి ఏం కావాలో ముందే తెలుసుకొని పరిష్కరిస్తున్న గొప్ప నాయకుడు మంత్రి జగదీశ్‌రెడ్డి అని కొనియాడారు. వందమంది వస్తారు వంద రకాలుగా చెబుతారు గతానికి ఇప్పటికీ తేడాను ప్రజలు గమనించాలన్నారు.ఈ మసీదు వద్ద ఇంత పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు ఇచ్చిన దాఖలాలు గతంలో లేవని అది మంత్రికే సాధ్యమైందన్నారు.ముస్లిములు అన్నదమ్ముల్లాగా ఉందామని మీకు ఏ ఆపద వచ్చినా మేమున్నామని హామీ ఇచ్చారు.అనంతరం ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, ఉర్దుఘర్‌చైర్మెన్ సయ్యద్, కౌన్సిలర్ తాహేర్‌పాషా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రియాజుద్దీన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బుర బాలసైదులు, ఉపాధ్యక్షుడు చాంద్ పాషా,తాహెర్, రఫీ, సయ్యద్ సలీం, సోషల్ మీడియా ఇన్‌చార్జి నజీర్, గౌస్‌మహమ్మద్, వార్డు ముస్లిం పెద్దలు మన్సూర్, బాబ, సొందు తదితరులు పాల్గొన్నారు.



భూ సమస్యల పరిష్కారమే లీప్స్ సంస్థ లక్ష్యం

నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి

భూ సమస్యలు పరిపాలనలో మార్పులు తీసుకురావడం కోసమే లీప్స్ సంస్థ లక్ష్యమని సంస్థ అధ్యక్షులు ఎం సునీల్ కుమార్ అన్నారు. సోమవారం లీప్స్ సంస్థ హైదరాబాద్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ భూమి కారవన్ యాత్రను పట్టణ కేంద్రంలో వినోబాభావే మొదటి భూదానం స్వీకరించిన గ్రామం పోచంపల్లి అందుకే ఈ పవిత్ర పుణ్యస్థలం నుంచి యాత్ర చేపట్టామని, జువి చెట్టు కింద సమావేశమై భూస్వీకారం జరిగింది కాబట్టి ఈ చెట్టు నుంచే యాత్ర చేయాలని సంకల్పించి ప్రారంభిస్తున్నామని తెలిపారు. పోచంపల్లి నుండి మల్లంపల్లి వరకు సుమారు 100 కిలోమీటర్లు యాత్ర సాగుతుందన్నారు. ఈ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలు 800 గ్రామాలు 2500 కిలోమీటర్లు రైతుల సమస్యలు రికార్డుల సమస్యలు తెలుసుకోవడం కోసమే ప్రత్యక్షంగా రైతులతోని ముఖాముఖి తెలుసుకోవడం కోసమే యాత్ర చేస్తున్నామన్నారు. కార్యాలయాల్లో కూర్చొని నవమాత్రపు యాత్ర కాదని పూర్తిగా ప్రజలు రైతుల ద్వారా నేరుగా వచ్చిన సమస్యలు సూచనలు వారు పడుతున్న కష్టాలు తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా20 రోజులపాటు 33 జిల్లాలు 800 గ్రామాలు 2500 కిలోమీటర్లుపర్యటించి రైతుల అభిప్రాయాలు ఆధారంగా మరో మేనిఫెస్టో తయారుచేసి వచ్చే జూన్ రెండవ తేదీన ప్రభుత్వం ముందు పెట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ,పాదయాత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు



నవీన్‌ను హత్య చేసిన నిందితులను శిక్షించాలి

- కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా
- కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-మిర్యాలగూడ

తక్కువ కులం వాడు మా అమ్మాయిని ప్రేమిస్తాడా అని తాళ్ల జ్యోతి బంధువులు మర్రి రాజు మరికొంతమంది కలిసి ఇరిగి నవీన్‌ను కాపుకాసి వెంటాడి అత్యంత దారుణంగా కత్తులతో గుండెల్లో పొడిసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున, సామాజిక వేత్త డాక్టర్ రాజు, ఎస్సీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాడుగుల శ్రీను, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు. మిర్యాలగూడ తాలూకా ఆస్పత్రిలో బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించి మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరిని కలిసి కఠినంగా శిక్షించాలని కోరారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన, ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరిగి నవీన్‌ను హత్య చేసిన నిందితులను ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇరిగి నవీన్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా, డబల్ బెడ్ రూమ్ ఇళ్లు, మూడెకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం కుటుంబంలో ఒకరికి ఇవ్వాలన్నారు. పరామర్శించిన వారిలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు పరుశరాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తోల్కొప్పుల శ్రీను, దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలే రవి, జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లన్న, దేవయ్య, పాపారావు, బొంగురాల వెంకన్న, కోటేష్, పూలమ్మ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మచ్చ ఏడుకొండలు, తలకొప్పుల సైదులు, దళిత సంఘాల నాయకులు రవి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, దైద దేవయ్య, బొల్లెపల్లి పాపారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రేమడాల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జనరల్ సైన్స్ పరీక్ష

- హాజరైన విద్యార్థులు 8969


నవతెలంగాణ- భువనగిరిరూరల్

జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నాయి. సోమవారం జనరల్ సైన్స్ పరీక్ష నిర్వహించారు. 8987 విద్యార్థులకు గాను 8969 విద్యార్థులు హాజరయ్యారు. 18 మంది విద్యార్థులు హాజరు కాలేదు.ప్రయివేటు వన్స్ ఫెయిల్డ్ విద్యార్థులు 56 మందికి గాను 51 మంది హాజరయ్యారు. అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి జిల్లాలోని మూడు పరీక్ష కేంద్రాలను తలఖీ చేశారు. డీఈఓ కే నారాయణరెడ్డి ఆరు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. అసిస్టెంట్ కమిషనర్ ఒక పరీక్ష కేంద్రాన్ని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 24 పరీక్ష కేంద్రాలను, మండల విద్యాధికారులు తాసిల్దారులు మండల అభివృద్ధి అధికారులు వారి మండలంలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఐదవ రోజు జనరల్ సైన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు నారాయణరెడ్డి తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని మునగాల, నడిగూడెం, మోతే మండలాలకు చెందిన 206 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ నుండి రూ.96.67లక్షలు మంజూరుకాగా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .ఆపద సమయంలో వైద్యఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సీఎం కేసీఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రమాదవశాత్తూ గాయపడిన వారు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలను పొందేందుకు ప్రభుత్వం ఆర్థికసాయం అందజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీపీలు,బీఆర్ఎస్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ఆయా మండలాల సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భూ నిర్వాసితుల ఆందోళన

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండ గ్రామస్తులు చేస్తున్న ఆందోళన సోమవారం 26వ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, మోహన్, దసిరం నాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణానికి చెందిన మంచాల ఎల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. సోమవారం ఆయనను మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, సిలివేరు శేఖర్, జిట్టా చంద్రకాంత్, దాసరి నరసింహ, చిత్రగంటి ప్రవీణ్, గండమల్ల శంకర్, మంచాల గణేష్, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అనసూయను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లా కేంద్రంలోని సురక్ష హస్పటల్‌లో మూత్రపిండాలవ్యాధితో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు దుబ్బ రూప తల్లి దుర్గం అనసూయను సోమవారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు, శ్రీనివాస్, జెడ్పీ కో -ఆప్షన్ సభ్యులు తీగల జూన్ శాస్త్రి తదితరులు ఉన్నారు.

వెలుగునిస్తున్న కంటి వెలుగు

- ముమ్మరంగ సాగుతున్న కంటి వెలుగు శిబిరం
- వేలాది మంది చూపుకు మోక్షం
- ఉపయోగకరంగా ఉందంటున్న ప్రజలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణలో అందత్వ నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు పథకానికి శ్రీకారం చుట్టింది. ఊరు ఊరు.. వాడవాడనా కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేసి చూపు తక్కున్న వారికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు, కళ్లద్దాలు అందజేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ కంటి వెలుగు శిబిరం ముమ్మరంగా సాగుతుంది. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ప్రకాష్‌నగర్, బంగారుగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పట్టణంలోని అనేక వార్డులలో కంటి వెలుగు శిబిరం కొనసాగుతుంది. మొదటి విడతలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వార్డులను కేటాయించారు.

దానికి అనుగుణంగానే ఒక్కొక్క ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇప్పుడు వరకు ఏడు వార్డులలో కంటి వెలుగు శిబిరాన్ని పూర్తి చేశారు. ఈ కంటి వెలుగు శిబిరానికి పట్టణ ప్రజలు, వృద్ధులు, మహిళలు, వికలాంగులు, చిన్నారులు, విద్యార్థులు ప్రతి ఒక్కరు కళ్ళను పరీక్షించుకొని అవసరమైన మందులు, కళ్లద్దాలను వాడుతున్నారు. ప్రజల నుండి విశేష స్పందన రావడంతో శిబిరాలు ప్రతిరోజు ప్రజలతో కిక్కిరిసిపోతున్నాయి. వైద్య బృందం సైతం ఓపికగా పరీక్షలు చేస్తూ పలు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. దీంతో ప్రజల నుండి కంటి వెలుగు భేష్‌గా ఉన్నదని వినిపిస్తుంది.

ప్రతి వార్డులో వెయ్యి మందికిపైగా సేవలు

కంటి వెలుగు నిర్వహిస్తున్న వార్డులలో వేలాది మందికి వైద్య సేవలందిస్తున్నారు. ప్రతి వార్డులో 1000 మందికి తగ్గకుండా సేవలందిస్తూ అవసరమైన మందులను పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతం పట్టణంలోని శాంతినగర్ 28 వార్డులో జరుగుతున్న కంటి వెలుగులో ఇప్పటివరకు 830 మందికిపైగా వారికి వైద్య సేవలు అందించినట్లు వైద్యాధికారులు డాక్టర్ ఏఎం. వైష్ణవి, పీఎంఓ ఎండీ. జాఫర్, పీహెచ్ఎన్ఓ శారద కుమారి, డీఈఓ సంజన తెలిపారు. ఈ వార్డులో ఈ నెల 12వ తేదీ వరకు శిబిరం నిర్వహిస్తామని, మరో 400 మందికి పైగా వారికి వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. ఒక వార్డు పూర్తయిన తర్వాత మరొక వార్డులో కంటి వెలుగు శిబిరం నిర్వహిస్తున్నామని చెప్పారు. తొలుత పేరు నమోదు చేసుకున్నాక వారికి దీరకాలిక వ్యాధులు ఉన్నాయా లేదా అడుగి తెలుసుకుంటారు. ఆ తర్వాత అక్షరాలు, దూరపు దగ్గరకు చూపులు పరీక్షిస్తారు. వైద్యాధికారి ప్రత్యేకంగా కళ్ళను పరీక్షించి అవసరమైన మందులు, డ్రాపులు రాస్తారు. ఆ వెంటనే కళ్ళను పరీక్షించి అవసరమైన కళ్లద్దాలను రాస్తారు. వాటి ఆధారంగా అద్దాలను అందజేస్తారు. అందుబాటు లేని కళ్లద్దాలను తయారు చేయించి పది రోజులో అందజేస్తామని చెప్పి అద్దాలు రాగానే వారికి ఫోన్‌లో సంప్రదించి అద్దాలను అందజేస్తారు.

నా జీవితంలో ఇలాంటి శిబిరాన్ని చూడలేదు

తుపాకుల రాములు (స్వతంత్ర సమరయోధులు)



నా వయసు 93 సంవత్సరాలు. నేను స్వతంత్ర సమరయోధుడిని. నా జీవితంలో ప్రభుత్వం ఇలాంటి శిబిరం ఏర్పాటు చేయడం చూడలేదు. వృద్ధాప్యంలో చూపు కనిపించకపోవడంతో ఎంతో ఇబ్బందులు పడుతున్నాం. ప్రైయివేట్ ఆస్పత్రిలో చూపించే ఆర్థిక పరిస్థితి లేక అలాగే కాలం వెలదిస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం కంటి వెలుగు శిబిరం పెట్టడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. నేను కంటి పరీక్షలు చేయించుకున్నా. నాకు అవసరమైన కళ్లద్దాలు ఇస్తామన్నారు. నాకు చాలా ఆనందంగా ఉంది.

చూపు బాగా కనిపిస్తుంది

చంద్రకళ (స్థానికురాలు)



నేను కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నా. వైద్యులు ఇతర సిబ్బంది చాలా ఆప్యాయతగా సేవలందిస్తున్నారు. వాళ్ల అందించిన వైద్య సేవలు సంతృప్తినిచ్చాయి. నాకు దగ్గర చూపు మందగించింది. పరీక్షలు చేశాక నాకు అవసరమైన కళ్లద్దాలు ఇచ్చారు. ఆ కళ్లద్దాలతో చాలా స్పష్టంగా కనిపిస్తుంది. నాలాంటి వారికి ఈ కంటి వెలుగు ఎంతో ఉపయోగపడుతుంది.

పైసా ఖర్చు లేకుండా కంటి చూపు

మాణిక్యమ్మ (స్థానికురాలు)



నేను అనేకసార్లు కంటి పరీక్షలు చేయించుకున్నా. ఎప్పుడు ఆస్పత్రికి వెళ్ళిన 2000 నుంచి 4000 రూపాయలు ఖర్చు అయ్యేది. కేసీఆర్ సారు కంటి వెలుగు పెట్టాడని స్థానిక కౌన్సిలర్ ద్వారా తెలిసింది. వెంటనే కంటి పరీక్షలు చేయించుకున్నా. రూపాయి ఖర్చు లేకుండా మందులు కళ్లద్దాలు ఇచ్చారు. కేసీఆర్ సార్‌కు నా కృతజ్ఞతలు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం..

- సీఐటీయూ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తల పిలుపు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగానికి ముప్పు ఏర్పడిందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగన్న, బహుజన కూలి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.పర్వతాలు అన్నారు. సోమవారం సీఐటీయూ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ వారోత్సవాలలో భాగంగా భారత రాజ్యాంగం, మతోన్మాదం, సామాజిక న్యాయం, కార్మిక వర్గ ఐక్యత అనే అంశంపై యూటీఎఫ్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్‌లో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, గిరిజనులు, మహిళలు, మైనారిటీలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు కుల వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడే ప్రజా సంఘాలకు అండగా కార్మిక వర్గం నిలువాలన్నారు. బీజేపీ ప్రభుత్వం వేల సంవత్సరాల నాటి బూజు పట్టిన మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. మతం పేరుతో దేశభక్తి ముసుగులో ప్రజల, కార్మికుల మధ్య చిచ్చు పెడుతుందని తెలిపారు. జాతీయ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూన్నారని విమర్శించారు. నూతన విద్యా విధానం పేరుతో మనువాద సిద్ధాంతాన్ని అమలు చేస్తుందని చెప్పారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నేడు తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటుందన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంలో అనేక సవరణలు చేస్తుందని తెలిపారు. కార్మిక వర్గం రాజ్యాంగాన్ని రక్షించేందుకు, మనువాదాన్ని మట్టుపెట్టేందుకు ఆర్థిక పోరాటాలతో పాటు సామాజిక పోరాటాలను కూడా నిర్వహించేందుకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ వారోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని 13న వాగ్దుర్ సోషల్ జస్టిస్ పేరుతో పాదయాత్రలు 14న అన్ని యూనియన్లలో అంబేద్కర్ జయంతులను జరపాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణ చారి తీర్మానం ప్రవేశపెట్టగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, సభ్యులను ఆహ్వానించగా జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ. సలీం ముగింపు చేశారు. సమావేశంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు, వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, బీఆర్‌టీయూ జిల్లా నాయకులు అవుట రవీందర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లెం మహేష్, వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొంపెల్లి మచ్చగిరి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, మోత్కూరు శ్రీనివాస్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి కే.శ్యాంసుందర్, న్యాయ వాది రామయ్య, బొల్లు రవీందర్, లతీఫ్ పెరిక అంజమ్మ సంజీవ కృష్ణ నరసింహ,పాండు, లింగయ్య, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రంజాన్‌కు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రంజాన్ పండుగకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ. రమణాచారి తెలిపారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని ఈద్గాను రమణాచారి సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో మూడు ఈద్గాలు ఉన్నాయని అక్కడ కావలసిన శానిటేషన్, త్రాగునీరు, బిల్డింగ్‌లకు రంగులు వేయించడం పూర్తి చేయిపిస్తామని, ఈద్గాలోపల రోడ్డును కూడా పండగలోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కంటి వెలుగు శిబిరం తనిఖీ...

నల్లగొండ పట్టణంలోని 28వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి పరీక్ష చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం భాస్కర్ టాకీస్ చౌరస్తాలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు నిర్మాణ పనులను పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, డీఈ నరసింహారెడ్డి, ఏఈలు దిలీప్, ప్రవీణ్ శానిటరి ఇన్స్‌పెక్టర్‌లు మూర్తుజ, శంకర్, జేపీఓ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులపై సత్వర చర్యలు

- జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేసిన దరఖాస్తులపై సత్వరం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతోదూరం నుండి వ్యయప్రయాసలకోర్చి వారి సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవడానికి వస్తున్న ప్రతిఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారం



కోరుతూ వచ్చే దరఖాస్తులతో వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యను గురించి తెలుసుకుంటూ..తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీఓ జయచంద్రరెడ్డి, జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవిత చరిత్ర కళాప్రదర్శన

- అన్ని సామాజిక ప్రజలకు ఆహ్వానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగుల జేఏసీ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో సంఘం శరణం గచ్చామి అభ్యుదయ ఆర్ట్స్ అకాండమీ హైదరాబాద్ వారిచే రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రను మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 12న బుధవారం సాయంత్రం ఐదు గంటలకు శ్రీ ఫంక్షన్ హాల్‌లో నృత్య రూప కళాప్రదర్శన నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు రెమడాల పరశురాములు తెలిపారు. సోమవారం ఆ ప్రదర్శన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కుల సంఘ నాయకులు, సంఘాల ప్రజలు, మేధావులు, విద్యార్థి సంఘాలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యుత్ ఉద్యోగుల



సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు రెముడాల పరశురాములు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు మాడుగుల శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ డివిజన్ అధ్యక్షులు కొత్తపల్లి బాబురావు, అవి గాయకులు రావిరాల అంజయ్య, ఒడిగ ఆమోస్, సంఘం నాయకులు పేరపాక కృష్ణ, దైద వెంకటరత్నం, గుడిపాటి శ్రీరాములు, జెట్టి దాసు, మాలోతు హనుమ, పేరం దాసు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును ప్రారంభించాలని ధర్నా

నవతెలంగాణ-మాడుగులపల్లి

ధాన్యం కొనుగోలును వెంటనే ప్రారంభించాలని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రంలో సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి ధాన్యాన్ని పరిశీలించి మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజుల నుండి వరి కోతలు మొదలైనప్పటినుండి ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. కేంద్రాల వద్ద కనీస వసతులు, సౌకర్యాలు కల్పించలదేన్నారు. ధాన్యం కొనుగోలును వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు దేవి రెడ్డి మల్లారెడ్డి, కుంచం వెంకన్న, పుల్లెంల శ్రీకర్, అలుగుబెల్లి నర్సిరెడ్డి, నగిరి కృష్ణయ్య రవి, పాండు, లక్ష్మీనారాయణ, నారాయణరెడ్డి, చంద్రయ్య, పోల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

- విరాళాలు అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ



సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోనే నేరాలు నియంత్రించవచ్చని డీఎస్పీ వెంకటగిరి తెలిపారు. సోమవారం ఆగ్రో ఫర్టిలైజర్స్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2 లక్ష రూపాయలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలు మొత్తం మూడు లక్షల విరాళాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా 100 పోలీసులతో సమానమని చెప్పారు. పట్టణంలోని అన్ని విధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్టౌన్ సీఐ రాఘవేందర్, ఫర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ముక్కా రామ్మూర్తి, అధ్యక్షులు తెడ్ల జవహర్ బాబు, అల్లంపల్లి శ్రీనివాస్, మెడికల్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ మాధవ కుమార్, డాక్టర్ అశ్విన్ కుమార్, డాక్టర్ ఆంజయ్య పాల్గొన్నారు.

మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలో నెలకొని ఉన్న మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 19వ వార్డులో నెలకొని ఉన్న సమస్యలను పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. డ్రెయినేజీ సమస్య అధికంగా ఉందని చైర్మెన్ దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి సహకారంతో సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట 19వ వార్డ్ అధ్యక్షుడు కొండ వెంకన్నగౌడ్, దళిత బంధు కో ఆర్డినేటర్ దైవ పరమేష్, నాయకులు పోతుల రవీందర్, చేవుగొని సైదులు, చేవుగొని లక్ష్మణ్ రాచకొండ వెంకన్న, అమీర్ పాషా, కొండ సైదులు, గుడుగుంట్ల సైదులు(స్టీఫెన్)గౌడ్,. కర్నాటి సైదులు, కకిరేని శివ ఉన్నారు.



చేనేత కార్మికుడిని ఆదుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని చండూరు మండల కేంద్రంలో గత బుధవారం కురిసిన ఈదురుగాలులకు రేకులు లేచి మగ్గాలు, నూలు నష్టపోయిన అంగడిపేట రాజీవ్ కాలనీకి చెందిన తిరందాసు వెంకటేశం కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆరు లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. కురిసిన భారీ వర్షంనికి ఈదురు గాలులకు ఇల్లు కోల్పోయిన తిరందాసు వెంకటేశం కుటుంబసభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వర్షానికి ఇల్లు కోల్పోయిన వెంకటేశం కుటుంబాన్ని ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ బట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు జిల్లా నర్సింహ, తెలంగాణ చేనేత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా నాయకులు కర్నాటి వెంకటేశం, రాపోలు వెంకన్న, కర్నాటి శ్రీరంగం, రావిరాల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు

నవతెలంగాణ-చండూర్



అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని సీపీఐ(ఎం) గట్టుప్పల మండల కమిటీ సభ్యుడు కర్నాటి సుధాకర్ అన్నారు. సోమవారం గట్టుప్పల మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, జాగా కలిగిన వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొత్తం జాగా లేని పేదవాళ్ళందరికీ డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎండీ. రబ్బాని, కర్నాటి సుధాకర్, వడ్డేపల్లి లక్ష్మయ్య, దుబ్బాక శంకరయ్య, ఖమ్మం చిన్న యాదయ్య, కర్నాటి యాదయ్య, పసుపుల చెన్నయ్య మొద్దు గాలయ్య, పసుపుల రాములు పెదగాని, నరసింహ, ఖమ్మం అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి 13 వరకు ఏఐకేఎస్ ఆవిర్భావ సభలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేటి నుండి 13వ తేదీ వరకు జిల్లా కేంద్రంతో పాటు మండలాలు, గ్రామాలలో సభలు, ర్యాలీలను నిర్వహించి సంఘం జెండావిష్కరణలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండా శ్రీశైలం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుకు నష్టం కలిగించే నల్ల చట్టాలను రద్దు చేయాలని, రాష్ట్రాల హక్కులని హరించే విధానాన్ని మానుకోవాలని, విద్యుత్ సంస్కరణల పేరుతో కార్పొరేట్ కంపెనీలకు అమ్మివేసే విధానాన్ని విరమించుకోవాలని ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సమయపాలన పాటించి చదవాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థుల సమయపాలన పాటించి చదవాలని శ్రీ చైతన్య పాఠశాల చైర్మెన్ శ్రీధర్, శ్రీవిద్య కోరారు. సోమవారం పట్టణంలోని కృష్ణ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఐఎస్‌టీఎస్ఓ ఫైనల్ లెవల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీజీఎం.సుధాకర్, కోఆర్డినేటర్‌ఉమేష్, ఆర్ఐ సుజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

నల్లగొండ కలెక్టరేట్ : విద్యా సంవత్సరం 2023 - 24కు సంబంధించి ఏకలవ్య గురుకుల పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్సీఓ లక్ష్మయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 20వ తేదీలోగా fastses. telangana.gov. in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మే 7వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని, పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా రిజర్వేషన్ ప్రకారంగా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.



'డబుల్'తో సొంతింటి కల నెరవేరింది

- జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం నిర్మించి ఇస్తున్న రెండు పడకల గదులు ఇండ్ల నిర్మాణంతో ఇల్లు లేని వారికి సొంత ఇంటి కల నెరవేరిందని జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలపరిధిలోని నక్కపల్లి గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పడకల గదులు ఇండ్లకు ఎంపికైన 64 మంది లబ్ధిదారులకు డ్రా ద్వారా వారికి వచ్చిన నెంబర్ గల ఇంటిని కేటాయించే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై లాటరీ ద్వారా ఇండ్లను కేటాయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, తహసిల్దార్ పులి సైదులు, డిప్యూటీ తహసీల్దార్ మురళి మోహన్, ఆర్ఐ వరుణ్, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ బండ జగన్మోహన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ఈద మాధవి నర్సింహ, ఎంపీటీసీ కనుకు అంజయ్య, ఉప సర్పంచ్ శ్రీపతి సైదులు, మాజీ ఎంపీటీసీ చినేటి సత్తయ్య , వార్డ్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT NALGONDA
A.S .No. 06 OF 2023

Between:
Yata Venkatamma ...Appellant
AND
01. Lenkala Narsimha Reddy (since died) and others ...Respondents
To,
Respondent No. 04 to 09
04. Pandiri Sathamma, W/o Laxma Reddy,Age: 56 Years, Occ: Agriculture, R/o Guttikindi Annaram Village of Nalgonda Mandal & Dist
05. Bodanam Bakka Reddy, S/o Malla Reddy, Age: 66 Years, R/o Guttikandi Annaram Village Nalgonda Mandal & Dist
06. Bodanam Narender Reddy, S/o Bakka Reddy,Age: 41 Years, Occ: Agriculture, R/o Guttikandi Annaram,Village Nalgonda Mandal & Dist
07. Bodanam Venkat Reddy, S/o Bakka Reddy, Age: 36 Years,R/o Guttakindi Annaram Village Nalgonda Mandal & Dist.
08. Bodanam Bakkamma, W/o Gopal Reddy, Age: 31 Years, Occ: Agriculture, R/o Guttakindhi Annaram Village of Nalgonda Mandal and Dist.
09. Lenkala Ashok Reddy S/o Lenkala Narsimha Reddy,Age:26 years, Occ: Student ,R/o Marriguda Village of Nalgonda Mandal & Dist.

Take notice that the Appellant filed the above appeal in respect of the suit schedule properties and the said appeal is posted on 11-04-2023, for your appearance in the above case. Hence, you are here by directed to appear in persons or through advocate before the Hon'ble Court at Nalgonda on 11-04-2023 at 10-30 A.M. without fail, if you failed to appear before the Hon'ble Court which the matter will be decided against You as per Law.

// By Order of the Court //

T. KIRAN KUMAR
TS/427/1996
M. SUDHEER
TS/278/2021
SD. AFROZE
ADVOCATES-NALGONDA
Ph.No.9866705550,8520808125.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT MIRYALGUDA
I.A.NO. 14 OF 2023
IN
O.S.NO. 166 OF 2014

Between:
Singrikonda Ragunath Rao .....Plaintiff
And
Singrikonda Naga Ratnamma & others .....Defendants
To,
R-10 Brahmanlapali Nagarani W/o. Muralidar, Age: 62 years, Occ: House wife, R/o.Kudakuda Road, Suryapet Town and Mobile No:9866221186.
R-11 Varagani. Kalyani W/o. Rama Narasaiah, Age: 70 years, Occ: House Wife, R/o.Door No. 7-153/A, Chithanya Nagar locality of Miryalguda town and Mobile No:7989845939.

Whereas the above named Petitioner/plaintiff has instituted an application for adding both of you as parties in the above suit. You are here by summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material facts in relating to the above application on 18-04-2023 at 10.30 am. Take notice that in default of your appearance on the day before mentioned the application will be heard and determined in your absence.

// By Order of the court //

M.MAHESH
GANGA BAVANI
Advocates,
Door No: 1-357, Opp: Tahsildar office
Miryalguda -508207
Mobile No: 9490566975.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
O.S.No. 398 OF 2021

Between:-
Pendem Srinivas Yadav and another .....Plaintiff
AND
A.Yellaiah and others ....Defendants.
To
D.No.3: Gangaraju Narsaiah S/o.Muthaiah, Aged about 41 years, Occu:Agriculture R/o.Sharbanapuram Village of Alair Mandal, Dist.Yadadri-Bhongir.

Take notice that the above named plaintiff field the above said suit for perpetual injunction against the defendants and the above said suit is posted on 11-04-2023 for your appearance. As such you the above named person shall appear before the said court on the above said date at 10.30 A.M in person or through your pleader, otherwise the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)

JUKANTI RAVINDAR
S.SRIHARI & G.SAI KRISHNA
ADVOCATES:ALAIR.
Cell: 9848511755
Counsel for the Plaintiff

మండలకేంద్రంలో బలగం సినిమా ప్రదర్శన

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం కుటుంబసభ్యుల పట్ల ప్రేమ ఆప్యాయతలు నిండిన బలగం సినిమాను స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో సోమవారం సాయంత్రం గ్రామంలో ప్రదర్శింపజేశారు.సినిమాను చూసిన ప్రజలు తమ కుటుంబం పట్ల ప్రేమ ఆప్యాయతలను గత స్మృతులను గుర్తు చేసుకొని కంటతడి పెట్టారు.బలగం సినిమాను ప్రదర్శింపచేసిన సర్పంచ్‌కు ప్రజలు అభినందనలు తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

నవతెలంగాణ-మోతె

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రజల చెంతకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ యాదగిరి మాట్లాడుతూ ఒక్క అర్జీ అందలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంక టాచారి, వ్యవసాయాధికారిణి అరుణ, ఏఈ లింగయ్య, మణికంఠరంగారావు, సిరికొండ, సర్వారం ప్రాథమిక సహకార పరపతి సంఘాల సీఈఓలు బాణాల అనంతరెడ్డి, డి.ఉపేందర్, ఏపీఎం వెంకయ్య, యూపీఆర్డీ హరి సింగ్‌నాయక్,అంగన్వాడీ సూపర్వైజర్లు మంగతాయి, జ్యోతి పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అర్జీదారుల నుండి ప్రజావాణిలో వచ్చి దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పాటిల్ హేమంత కేశవ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ఆయన అర్జీలను స్వీకరించారు.పెన్షన్లు, భూ సమస్యలపై వచ్చిన విన్నపాలను ఆన్‌లైన్ ద్వారా తహసీల్దార్లతో మాట్లాడి పరిష్కరించారు.ప్రజావాణి అనంతరం కలెక్టర్ ఎస్ వెంకట్రావు, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ వేబిక్స్ ద్వారా అంబేద్కర్, జ్యోతిబాపూలే జయంతి వేడుకలపై సంబంధిత అధికారులతో చర్చించారు.హైదరాబాద్ నందు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నుండి 300 మంది ప్రజలు పాల్గొనేలా పకడ్బందీ ఏర్పాట్ల గురించి కలెక్టర్ తహసీల్దార్లు,ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఇబ్బందుల్లేకుండా యాసంగి వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.డీఆర్‌డీఏ, డీసీఓ, మెప్మా అధికారులు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మండలాలలో తహసీల్దార్, ఏపీఎం, సీసీలు, ధాన్యం కొనుగోలుకేంద్రాలను పరిశీలించాలని,అలాగే డివిజన్ స్థాయిలో ఆర్డీఓ, డీపీఎం, ఏఓలు, జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్,డీఆర్‌డీఓ, డీఏఓలు పర్యవేక్షిస్తారని తెలిపారు.వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన ధాన్యాన్ని నాణ్యతను పరిశీలించాలని పేర్కొన్నారు.గన్నీ బ్యాగుల కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నందుకు సంబంధిత అధికారులను కలెక్టర్ అభినందనలు తెలిపారు.జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూకు 20 దరఖాస్తులు,డీఆర్డీఓ పీడీకి 3,టీడబ్ల్యూఓ 2,జీజీహెచ్2, పోలీస్ శాఖకు 1, కలెక్టరేట్‌కు 8, మొత్తం 36 దరఖాస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేంద్రకుమార్, కలెక్టరేట్ ఏవో శ్రీదేవి, డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్, జెడ్పీ సీఈఓ సురేష్,డీపీఓ యాదయ్య, సీపీఓ వెంకటేశ్వర్లు, జిల్లా పశు వైద్యాధికారి డి.శ్రీనివాస్‌రావు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కులదురహంకార హత్య చేసిన నిందితులను శిక్షించాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి

నవతెలంగాణ-సూర్యాపేట

తక్కువ కులం వాడివి మా అమ్మాయిని ప్రేమిస్తావా అంటూ నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం గుంటపల్లిలో మాదిగ కులానికి చెందిన ఇరిగి నవీన్‌ను కుల దురహంకార హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. త్రిపురారం మండలం గుంటిపల్లి అన్నారంకు చెందిన ఇరిగి నవీన్ తాళ్లజ్యోతి ప్రేమించుకుంటున్నారన్నారు.ఈ విషయం ముదిరాజ్ కులానికి చెందిన అమ్మాయి బావ మర్రి రాజు తండ్రి నాగయ్య, రామలింగయ్యలకు తెలిసి పథకం ప్రకారంగా నిడమనూరు మండలం గుంటిపల్లికి మాట్లాడదామని పిలిపించి కత్తులతో, కర్రలతో దాడి చేసి ఇరిగి నవీన్‌ను దారుణంగా హత్య చేశారని విమర్శించారు.మనిషిని మనిషిగా చూసే రోజులు రావాలని దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, నిమ్నకులాలు కలిసి మెలిసి ఉన్నప్పుడే అగ్రవర్ణ భావజాలం గల ఆధిపత్య కులాలు పెట్టుబడుదారుల మెడలు వంచడం సాధ్యమైతదని పేర్కొన్నారు.లేదంటే నిమ్న కులాలు తన్నుకు చస్తుంటే ఆధిపత్య కులాలు తన పెత్తనాన్ని,దోపిడీని యథేచ్ఛగా కొనసాగిస్తాయన్నారు.హత్యపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత

- సర్పంచ్, జీపీ, కార్యదర్శికి ఘనసన్మానం
- అదనపు కలెక్టర్ పాటిల్‌హేమంత కేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



జిల్లాలో మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాటిల్‌హేమంత కేశవ్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామంలో మహిళ చైతన్యానికి ఎనలేని కృషి చేసిన సందర్భంగా జాతీయ స్థాయిలో మహిళా స్నేహ పూర్వక పంచాయతీ కింద అవార్డు అందుకున్న ఏపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సానబోయిన రజిత, కార్యదర్శి ఎలక ఉమారాణిలను జెడ్పీ సీఈఓ సురేష్, డీపీఓయాదయ్య, డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్‌లతో కలిసి పుష్పగుచ్ఛాలు అందచేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆదనవు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాలకు పోటీగా గ్రామాలు అభివృద్ధిపథంలో నడుస్తున్నాయని, గ్రామాభివృద్దే దేశాభివృద్ధి అని అన్నారు.మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు గ్రామసభలో తీసుకున్న నిర్ణయాలు, పాఠశాలలో బాలిక 100 శాతం నమోదు , మహిళ గౌరవ ప్రాతినిధ్యం, మహిళస్వయం నిర్ణయ శక్తి పెంపొందించడం అలాగే మహిళ ఆర్థిక స్వాలంభన పెంపొందించుట, బాలికల యొక్క ఆత్మ రక్షణ అలాగే కేంద్ర, రాష్ట్ర పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయడం తదితర అంశాలపై మహిళలను చైతన్య వంతులను చేయడంతో ఏపూరు జీపీకి జాతీయ స్థాయిలో మహిళా స్నేహ పూర్వక పంచాయతీ అవార్డు లభించిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజనం అందించడం అభినందనీయం



నవతెలంగాణ-కోదాడరూరల్

సొంత ఖర్చులతో గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించడం అభినందనీయమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు, పట్టణ కార్యదర్శి ముత్యాలు అన్నారు.సోమవారం పట్టణంలోని బాపూజీ గ్రంథాలయంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిలుట్ల శ్రీనివాస్ నాల్గో రోజు ఏర్పాటు చేసిన మధ్యాహ్నం భోజనం ప్రారంభించి మాట్లాడారు.పదవి లేకపోయినా నిత్యం 100 మందికి పైగా విద్యార్థులకు భోజనం అందిస్తున్న పిల్లుట్ల శ్రీనివాస్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పరిసిరినర్సింహారావు,బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చింతలరమేశ్, నియోజకవర్గ మహిళాకన్వీనర్ అంతోటి జ్యోతి, కంభంపాటి సోమయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వాస్పత్రులు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

సీఎంకేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వాస్పత్రులను జిల్లావ్యాప్తంగా అభివృద్ధి చేశారని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు.మండలపరిధిలోని దుబ్బతండాలో బీఆర్‌ఎస్ మండలఅధ్యక్షుడు దొంగారి యుగందర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిడిఅంజయ్య పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొండజానకిరాములు, చక్రి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాలను అవకతవకల్లేకుండా నిర్వహించాలి

నవతెలంగాణ-నూతనకల్



రబీసీజన్‌లో ఏర్పాటు చేయనున్న ధాన్యపు కొనుగోలుకేంద్రాలలో ఎటువంటి అవకతవకలు జరగకుండా సజావుగా కేంద్రాలను నిర్వహించాలని తహసీల్దార్ జమీరుద్దీన్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు.సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలునిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ప్రభుత్వం నిర్ణయించిన తూకం ప్రకారం. తేమ శాతం ప్రకారం రైతుల సీరియళ్లను అనుసరించి కొనుగోలును వేగవంతం చేయాలన్నారు.త్వరలో కేంద్రాలను ప్రారంభించేందుకు సంసిద్ధం కావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి మురళి,ఏపీఎం కర్నాకర్, పీఏసీఎస్ సీఈఓ సంపేట వెంకయ్య, ఏఈఓలు, సీసీలు, వీబీకేలు తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత 'కంటివెలుగు' ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి



మున్సిపాలిటీపరిధిలోనీ 4వ వార్డు ఎక్స్‌రోడ్డులోని శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో రెండోవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్ ప్రారంభించడంతో పాటు కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వనివారణాచర్యలో భాగంగా వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెలవందన, కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ మాలోతు బిచ్చునాయక్, కళాశాల కరస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్, అధ్యాపకుడు వేమన, కో ఆప్షన్‌సభ్యులు బత్తులశ్రీధర్, సంధ్యారాణి,ప్రవళిక, నర్సింహారెడ్డి, పూర్ణశేఖర్, విజయ్, ధనమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బతుకమ్మఘాట్ నిర్మాణపు పనులు ప్రారంభం

నవతెలంగాణ-నూతనకల్



మండలపరిధిలోని ఎడవెల్లిలో గ్రామంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు తమ సొంత ఖర్చులతో నిర్మాణం చేపట్టే బతుకమ్మ ఘాట్ మెట్లు పనులను సర్పంచి కొచ్చర్ల బాబుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు పక్కనే ఉన్న సీతారామ ఆలయంకు వచ్చే భక్తులు స్నానం చేయడానికి ఇబ్బందికరంగా ఉండడంతో పాటు బతుకమ్మ పండుగ సమయంలో బతుకమ్మను వదిలిపెట్టడం కోసం శాశ్వతంగా ఉండే మెట్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీఏర్పుల నరేష్,గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డువెంకన్న, బయ్య లింగయ్య,దాసరి బాబూరావు, సందజ్యోతి పాల్గొన్నారు.



పల్లెప్రకృతి వనాలను సంరక్షించాలి

- డివిజనల్ పంచాయతీ అధికారి సాంబరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

పల్లె ప్రకృతివనాలను సంరక్షించాలని డివిజనల్ పంచాయతీ అధికారి సాంబరెడ్డి అన్నారు.సోమవారం మండలపరిధిలోని టేకుమట్ల గ్రామంలోని పల్లెప్రకృతివనాన్ని వారు పరిశీలించి మాట్లాడారు.వేసవికాలం దృష్ట్యా ప్రతిఒక్కరూ మొక్కలకు నీరందించి సంరక్షించాలన్నారు.మొక్కలు చనిపోయిన ప్లేస్‌లో కొత్తమొక్కలు పెట్టాలన్నారు.రాబోయే సంవత్సరంలో హరితహార కార్యక్రమానికి మొక్కలను సిద్ధం చేయాలన్నారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నర్సింహారావు నాణ్యతలేని విత్తనాలు అందించడం తో ఇప్పటికి మూడుసార్లు విత్తనాలు విత్తిన మొలకెత్తడం లేదని పంచాయతీ అధికారి దృష్టికి తీసుకువచ్చారు.మళ్లీ విత్తనాలు పెట్టి మొక్కలను పెంచాలని సూచించారు. గ్రామంలో పర్యటించి, కాలువలను, వీధుల పరిశుభ్రతను పరిశీలించి ఎప్పటికప్పుడు మురుగు కాలువలపూడిక తీయాలని పారిశుధ్య కార్మికులను ఆదేశించారు.వర్మి కంపోస్టును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిండిగా పద్మనాగేందర్ పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు.సోమవారం మండలపరిధిలోని దిర్శనపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.కంటివెలుగు శిబిరాలకు ప్రజల నుండి విశేషస్పందన లభిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బదావత్ సావిత్రి చక్రధర్ ,ఎంపీటీసీ గాడ్డుల రజిత లింగరాజు, వైద్యాధికారి కీసర ఆశ్రితరెడ్డి, పంచాయతీ కార్యదర్శి తాళ్లపల్లి వెంకన్న,బీఆర్‌ఎస్ నాయకులు,ఆశావర్కర్స్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



పెద్దజానయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-మఠంపల్లి

తాటిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందిన మండలంలోని చౌటపల్లి చెందిన ఐతగాని పెద్దజానయ్యకుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణకల్లుగీత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మలసైదయ్య డిమాండ్ చేశారు. సోమవారం పెద్దజానయ్య మృతదేహాన్ని ఆయన సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కుక్కడపు రామకృష్ణ, బొల్లెపల్లి శ్రీనివాస్, సంఘంనాయకులు ఐతగాని పెద్దవెంకయ్య, ఐతగాని శ్రీను, ఐతగాని నవీన్ పాల్గొన్నారు.



రైస్ మిల్లర్ల వద్ద నుండి రూ.లక్షలు డిమాండ్ చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రైస్ మిల్లర్ల నుండి లక్షల రూపాయలు డిమాండ్ చేస్తున్నారని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం 11 వార్డులో కౌన్సిలర్ కస్తాల శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రూ.5లక్షలవ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణపనులకు ఆయన శంకుస్థాపన చేశారు.రూ.3 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించారు.అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం హుజూర్నగర్ నియోజకవర్గంలో దోచుకోవడం, దాచుకోవడం కార్యక్రమాన్ని కొంతమంది నాయకులు పనిగాపెట్టుకొని ఈ కార్యక్రమాన్ని వేగవంతంగా అమలు చేస్తున్నారన్నారు.ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలే తప్ప తదనంతరం పెద్దగా జరిగిన అభివృద్ధి లేదన్నారు. రాజకీయాలను వ్యాపార దృష్టితో కాకుండా సేవాదృష్టితో చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరుమల్లికార్జున్, ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగానినాగన్నగౌడ్, సీనియర్ నాయకులు నిజాముద్దీన్, మంజు నాయక్,జక్కులమల్లయ్య, పులిచింతలవెంకటరెడ్డి, కారింగుల వెంకటేశ్వర్లు, వెలిదండ వీరారెడ్డి, వేములనాగరాజు,వై.వీరబాబు, ముక్కంటి కష్టాల ముత్తయ్య, పెద్దసైదయ్య, రవీందర్, క్రాంతికుమార్, రాము పాల్గొన్నారు.



రెండో విడత నగదు బదిలీ చేయాలని వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

గొల్ల కురుమలందరికీ వెంటనే రెండో విడత నగదు బదిలీ చేయాలని కోరుతూ సోమవారం జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్క గొల్ల కురుమకు రూ.5 లక్షలు అకౌంట్‌లో వేయాలని కోరారు. ప్రభుత్వం డబ్బులు ఇచ్చినట్లయితే మనకు నచ్చిన గొర్రెలను కొనుక్కుంటామన్నారు. ఇతర రాష్ట్రాల నుండి గొర్రెలను కొనుగోలు చేయడం వల్ల ఇక్కడ వాతావరణం తట్టుకోలేక అనేక జీవాలు చనిపోయిన దాఖలాలు ఉన్నాయన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం నాయకులు బండ అశోక్, నాయిని అంజయ్య, నాయిని మల్లేష్, దూదిమెట్ల నర్సయ్య, కడవబయ్యాలు, ఇత్తవేణి సోమనర్సయ్య, బొడ్డు వెంకటయ్య,కడారి మల్లయ్య,అడ్డగూరి అంజయ్య ఉన్నారు.



రూ.20 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని మూడో వార్డు ఎన్జీవోస్ కాలనీలో సోమవారం రూ.25 లక్షలవ్యయంతో నిర్మించనున్న డ్రెయిన్, సీసీరోడ్డు నిర్మాణపనులకు నల్లగొండ ఎంపీ నలమాల ఉత్తంకుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సుమారు రూ.3 కోట్లు డీఎంటీ నిధులు హుజూర్‌నగర్ పట్టణానికి కేటాయించామన్నారు.ఆ పనులు ఇప్పుడు పూర్తి చేస్తున్నారన్నారు.ప్రస్తుతం తాను ప్రత్యేక తీసుకొని కేంద్రప్రభుత్వం పవర్ కార్పొరేషన్ నుండి హుజూర్‌నగర్ నియోజకవర్గానికి రూ.5.70 కోట్ల వివిధరకాల అభివృద్ధి పనులకు కార్యక్రమాలకు కేటాయించామన్నారు.మూడో వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మూడవ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డిని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, దక్షిణ మధ్య రైల్వే జోనల్ సభ్యులు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామలశివారెడ్డి, డీసీసీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, నిజాముద్దీన్ మంజునాయక్, జక్కుల మల్లయ్య, దొంతిరెడ్డి సంజీవరెడ్డి, 13, 12, 7, 9వ వార్డు కౌన్సిలర్స్ రాజానాయక్,సరిత,వీరారెడ్డి, వేముల వరలక్ష్మి,బొల్లేద్దు ధనమ్మ, బంక శ్రీనివాస్‌రెడ్డి, బాచిమంచి గిరిబాబు, బచ్చలకూరి బాబు,పులిచింతల వెంకటరెడ్డి, చంద్రశేఖర్ ఎల్లారెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గడ్డి దగ్ధం

నవతెలంగాణ-రామన్నపేట

ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి మంటలు చెలరేగి గడ్డి లోడుతో వెళ్తున్న డీసీఎం దగ్ధమైన సంఘటన మండలంలోని పల్లివాడ - నాగులంచగూడెం గ్రామాల మధ్యలో సోమవారం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది, స్థానిక ఎస్సై లక్ష్మయ్య సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను చెలరేగకుండా ఆర్పి వేశారు. గడ్డి తో పాటు డీసీఎం దగ్ధం కావడంతో భారీ నష్టం ఏర్పడింది. గడ్డి లోడుతో వెళ్లే రైతులు ఆ ప్రాంతంలో విద్యుత్ వైర్లు కిందికి ఉండి తగిలే అవకాశం ఉంటే స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి సురక్షితంగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఎలాంటి ప్రాణా నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరిపించుకున్నారు.

14న అంబేద్కర్, భగత్‌సింగ్‌ల విగ్రహావిష్కరణ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో సోమవారం డాక్టర్ అంబేద్కర్, షాహిద్ భగత్ సింగ్ విగ్రహాల ఆవిష్కరణ సభ పోస్టర్‌ను డాక్టర్ అంబేద్కర్ విగ్రహ దాత వగ్గు ఎల్లయ్య, షాహిద్ భగత్ సింగ్ విగ్రహ దాత కొండం అరుణ అశోక్ రెడ్డి గ్రామ సర్పంచ్ కొండం అరుణ అశోక్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడ్ల సుగుణ రామిరెడ్డి, విగ్రహాల నిర్వహణ కమిటి అధ్యక్షులు సుంచు దేవయ్య, బేజాడికుమార్, సుంచు మల్లయ్య, వంటేరు పెంటారెడ్డి,నమిలే ఆంజనేయులు, వగ్గు రాజు, సుంచు రాజు, బాలద సిద్ధులు, ఇప్ప శ్రీనివాస్ , కందుకూరు శ్రీనివాస్ , పోరెడ్డి సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో భూన్యాయనిపుణులు ప్రొఫెసర్ సునీల్ పర్యటన

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

భూమి కారవాన్‌లో భాగంగా భూ న్యాయ నిపుణులు ప్రొఫెసర్ సునీల్ బృందం సోమవారం మండలంలోని గుడిమల్కాపురం, కొత్తపేట కాలనీ, దేవిరెడ్డి గూడెం, పుట్టపాక గ్రామాలలో పర్యటించింది.రాచకొండ ప్రాంత రైతులను కలిసి భూ సమస్య వల్ల వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పలుమార్లు దరఖాస్తులు పెట్టుకున్న తమ సమస్యలు పరిష్కారం కావడంలేదని రైతులు వాపోయారు.అనంతరం స్థానిక రెవిన్యూ కార్యాలయం తాసిల్దార్ తో భూ అర్జీ లపై చర్చించి వాటికీ ప్రభుత్వం ధరణి లో తీసుకుంటున్న పరిష్కారలను తెలుసుకున్నారు.అంతకు ముందు రాచకొండ ప్రాంతం లోని సర్వేనెం.192,273 లో అసైన్డ్ పట్టా పొంది సాగు చేసుకుంటున్న దళిత,గిరిజన,వెనుకబడిన వర్గాలకు చెందిన సాగు రైతులతో సమావేశమయ్యారు. అనంతరం దేవిరెడ్డి గూడెం వెళ్లి గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామ నిర్మాణంకు శ్రీకారం చుట్టిన మద్ది నారాయణరెడ్డి మనుమడు దేవిరెడ్డి విగ్రహానికి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ధరణి సమస్యల వేదిక రాష్ట్ర కన్వీనర్ మన్నే నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,రైతులు చెక్క నరసింహ, దుర్గం వెంకటేష్,పులగోని నరసింహ,మినుగు గోపాల్,యాదయ్య,రాములు,నోముల ఎట్టయ్య,నల్లబోతు యాదయ్య, శికిలమెట్ల బిక్షం,ఉప్పరగోని యాదయ్య,లింగయ్య,



నరసింహ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

టాస్క్‌తో విద్యార్థుల్లో జీవననైపుణ్యాలు పెంపొందుతాయి

నవతెలంగాణ-చౌటుప్పల్

టాస్క్ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందుతాయని శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల చైర్మెన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలలో టాస్క్-రుబికన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ ప్రోగ్రామంలో విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, జాబ్ స్కిల్స్, ఇంప్రూవ్ స్కిల్స్, కోడింగ్ స్కిల్స్, సమస్య పరిష్కార పద్ధతులు, జీవన నైపుణ్య పద్ధతి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ టిప్స్, ఒత్తిడిని తట్టుకునే పద్ధతులపై టాస్క్ వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిడినైనా తట్టుకునే సమస్యను పరిష్కరించుకుంటూ పోవచ్చని, మానసిక



ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. అన్ని రంగాల్లో ఉన్నత ఉద్యోగ స్థాయిలో బాగా రాణించగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చెన్నగాని అంజనేయులు, అధ్యాపకులు అనంతచారి, హరికృష్ణ, సంతోశ్, శ్రీను, అనూష, జ్యోతి, సంధ్య, మల్లిఖార్జున్, తిరుమలేశ్, రాజేశ్, రూప, విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులు మంజూరుచేయాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్

మున్సిపల్ కేంద్రంలోని 9వ వార్డులో అభివృద్ధి పనులకు నిధులు మంజూరుచేయాలని కోరుతూ ఆ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందుఅరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం హైద్రాబాద్‌లోని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని తన నివాస గృహంలో కలిసి వార్డు ప్రజలు వినతిపత్రం అందజేశారు. వార్డులో సీసీ రోడ్లు, అంతర్గత మురుగుకాల్వలు, స్మశానవాటిక అభివృద్ధికి సంబంధించి నిధులు మంజూరుచేయాలని కోరారు. రజక కులస్తులకు మంజూరైన కమ్యూనిటీ భవనం, దోబిఘాట్ నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరుచేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, వార్డు ప్రజలు భీమగోని శ్రీరాములుగౌడ్, రెడమోని మల్లేశ్, సుర్కంటి బలరామ్‌రెడ్డి, కొలను రామదాసు, మాలి భాస్కర్‌రెడ్డి, మలిగె బాలకృష్ణ, దేవరకొండ స్కైలాబ్‌చారి, నర్సింహ, సైదులు, సత్యం, లింగస్వామి, జంగయ్య, సాయి, బాలకృష్ణ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అపరిస్కృత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు దామోదర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నగదు రహిత వైద్య సౌకర్యం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేకల ఆనందం, యూనిటీ అధ్యక్షులు తాడూరి కిష్టయ్య,



సిహెచ్ మల్లయ్య ఆంజనేయ పంతులు, శంకరయ్య, రామ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, యాదిరెడ్డి, సత్తయ్య , జిల్లా కార్యవర్గ సభ్యులు యూనిట్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ



నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జై హింద్ గౌడ్, సుదగాని హరి శంకర్ గౌడ్, పంజాల శ్రవణ్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి మరియు వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గౌడ జాతికి దక్కిన అరుదైన గౌరవమన్నారు. సినీ హీరో జైహింద్ గౌడ్ మాట్లాడుతూ గౌడ జాతి ఆర్థిక పురోగతి సాధించి, అన్ని రంగాలలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్, దంతూరి సత్తయ్య గౌడ్, మద్దెల రాజయ్య గౌడ్, పల్సం రమేష్ గౌడ్, వలిగొండ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎమ్మెల్యే లింగస్వామి, గౌడ సంఘం అధ్యక్షులు లోడే మల్లయ్య, వెంకులు గౌడ్, గుణగంటి వెంకటేష్, చంద్రశేఖర్, గౌడ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులతో మున్సిపల్ చైర్మెన్ వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మున్సిపల్ పారిశుధ్య సూపర్‌వైజర్ వెలుగుల శివ , సిబ్బందితో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య సోమవారం తెల్లవారుజామున వీడియో కాల్ ద్వారా మాట్లాడి, వారందరికీ దిశా నిర్దేశం చేశారు. 40ఏండ్ల నుండి ఉన్నటువంటి ప్రధాన సమస్య ని ఈ నెల 11 తేదీన ఆరో వార్డు బహదూర్ పెటలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా రూ.96 లక్షల రూపాయలతో ఓపెన్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నందున ఏర్పాట్లు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది , పరిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.



కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-ఆలేరురూరల్

పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకూ బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నాగరాజు అన్నారు .సోమవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో గ్రంథాలయం సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ పటిష్టంగా ఉండడానికి గ్రామ కార్యకర్తలు అవసరమన్నారు రాష్ట్రానికి కార్యకర్తలే పట్టుకొమ్మలుగా ఉన్నప్పుడు పార్టీ బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ కోరుకుప్పల కిష్టయ్య, ఉప సర్పంచ్ మహేందర్ ,పాల సెంటర్ డైరెక్టర్ దారా సురేష్ ,వార్డు సభ్యులు ఉపేందర్, నాయకులు రేగళ్ల లింగం తదితరులు పాల్గొన్నారు.



'హెర్బలైఫ్ న్యూట్రిషన్ వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోండి'

నవతెలంగాణ -రాజాపేట

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు అన్నట్టుగా హెర్బలైఫ్ న్యూట్రిషన్ ఫుడ్ ను వాడి ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని అమూల్య హెర్బలైఫ్ న్యూట్రిషన్ ప్రోప్రైటర్ సరిత పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంగడి బజార్లో ఆరోగ్యం- మహాభాగ్యం పైన అవగాహనా సదస్సును ఏర్పాటు చేశారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా ఈ హెర్బలైఫ్ న్యూట్రిషన్ పని చేస్తుందని తెలిపారు.బిపి, షుగర్ ,థైరాయిడ్ తదితర రోగాల నుండి బారి నుండి ఈ న్యూట్రిషన్ ఫుడ్ కాపాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి సంతోష్ గుప్తా రాజశేఖర్ ప్రభాకర్ ,రాజశేఖర్ నంగునూరు శ్రీను సీనియర్ జర్నలిస్టు చీర మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరసంఘం మండలఅధ్యక్షునిగా దుర్గయ్య

నవతెలంగాణ-వలిగొండరూరల్

వడ్డెర సంఘం మండల అధ్యక్షునిగా గోకారం గ్రామానికి చెందిన ఓర్సు దుర్గయ్యను నియమిస్తూ వ్యవస్థాపక అధ్యక్షులు పల్లపు సమ్మయ్య నియామక పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా దుర్గయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి ఆలకుంట్ల కృష్ణ, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు శివరాత్రి లక్ష్మమ్మ, జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, యూత్ అధ్యక్షులు గండికోట హరికృష్ణ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



క్రీడాకోర్టులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలంలో ఏర్పాటు చేయనున్న క్రీడా కోర్టులకు నమూనాను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సోమవారం పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ లోని స్థలము క్రీడాకారులకు మరింతగా ఉపయోగపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు పాండురంగం, కోనేటి గోపాల్, క్రీడాకారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పాడిపశువులకు దాన గడ్డి కట్ చేసే మిషన్లు ఉన్నాయని విద్యుత్, విజిలెన్స్ ,ఎస్ఓటీ అధికారులు దాడులు చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఆలేరు పట్టణ పాడి రైతులు కలెక్టర్ పమేళా సత్పతికి , జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పాడి రైతులపై ఫోటోలు, వీడియోలు తీసి బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని , తమ ఉపాధి పనులకు రక్షణ కల్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పాడి రైతులు బాల్ల శేఖర్ ,బాల్ దే కృష్ణ, నంద గంగేష్, జల్లి శ్రీకాంత్, మల్లేష్, సిద్ధులు ఉన్నారు.



షాపింగ్ కాంప్లెక్స్ వేలం పాట

నవతెలంగాణ -సంస్థాన్‌నారాయణపురం

మండల కేంద్రంలో ఇటీవల నిర్మించిన గ్రామపంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌లో సోమవారం సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఏడు షాపింగ్ కాంప్లెక్స్ ఉండగా ఎనిమిది మంది వేలం పాటలో పాల్గొన్నారు. వేలం పాటల పాల్గొన్న ఒక్కరు తప్ప మిగతా వారందరూ షాపులను దక్కించుకున్నారు. గ్రామపంచాయతీ మడిగల్లో వివిధ రకాల షాపులను నిర్వహించేందుకు లబ్దిదారులు సంవత్సరం పాటు షాపును నడిపించుకునేందుకు రూ.15 వేలు అడ్వాన్స్ తో పాటు రెండు నెలల అద్దెను ముందుగా చెల్లించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గంతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ వేలం పాటలో ఎంపీఓ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి నరేష్ పలువురు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్ శంకరయ్యకు పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఇటీవల హైదరాబాదులోని శ్రీకర ఆసుపత్రిలో మోకాలి శాస్త్ర చికిత్స పొంది , పీర్జాదిగూడలోని ఆయన నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్యను సోమవారం ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీద రవీందర్, జిల్లా ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్ ,యూత్ టౌన్ ప్రెసిడెంట్ పూల శ్రవణ్, జింకల రామకృష్ణ, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రాష్ట్రంలోని అభ్యర్థులకు 2023- 24 సంవత్సరానికి గాను ఒడిస్సా రాష్ట్రంలోని బర్గర్ లో గల ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు రాష్ట్రానికి గల తొమ్మిది సీట్లకుగాను డిప్లమా కోర్సులో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాయకులు విద్యాసాగర్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పదవ తరగతి లేదా తత్సమాన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని, 16- 7 -2023వ తేదీ నాటికి బీసీ జనరల్ కేటగిరి వారికి 15 నుంచి 24 సంవత్సరంలో మధ్య వయస్సు ఉండాలని పేర్కొన్నారు. షెడ్యూల్ కులములు షెడ్యూల్ తెగల వారికి 25 సంవత్సరాల వయస్సు వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. జూన్ 10 లోపు దరఖాస్తులు సమర్పించాలని కోరారు. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్. ఐఐ హెచ్ టిబిఏ ఆర్‌జిఏఆర్‌హెచ్ . ఆర్గనైజేషన్ డాట్ ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని, 943736 7550 నెంబర్ను సంప్రదించాలని కోరారు.

పండ్లు ,సరుకులు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని ఆకుతోటబావితండ గ్రామ పంచాయతీకి చెందిన కెతావత్ లక్ష్మణ్ కుమారుడు కేతావత్ రాకేష్ పుట్టినరోజు సందర్భంగా వలిగొండ మండలం టేకుల సోమవారం గ్రామ పంచాయతీ పరిధిలోని మానసిక వికలాంగుల ఆశ్రమంలో మానసిక వికలాంగులకు పండ్లు సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తమ కుటుంబ సభ్యులతో పాటు ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

బస్‌పాసులు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వికలాంగులకు ఆర్టీసీ యాదగిరిగుట్ట వారి ఆధ్వర్యంలో కూనూరు ఎంపీటీసీ పాశం శివానంద్ సహకారంతో ఉచిత రాయితీ బస్ పాసులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ శివానంద్ మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో మాత్రమే పాసులు అందజేశామన్నారు. యాదగిరిగుట్ట డిపో అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ మాట్లాడుతూ దివ్యాంగులకు పాసులు అందజేయడానికి ముందుకు వచ్చిన ఎంపీటీసీ శివానంద్ అభినందించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ ఎస్కె అన్వర్ పాషా,కౌంటర్ ఇంచార్జి సుధీర్ కుమార్, వెంకటేష్, కానుగంటి శ్రీనివాస్, శివకుమార్, వికలాంగుల సంఘము నాయకులు అశోక్, పాక వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.





ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఆమె ప్రజల నుండి 30 దరఖాస్తులను స్వీకరించారు. రెవిన్యూ శాఖ 26, పంచాయతీ శాఖ, విద్యాశాఖ, సర్వే ల్యాండ్ రికార్డ్స్, దేవాదాయ శాఖ ఒక్కొక్క దరఖాస్తు చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కలెక్టరేటు పరిపాలన అధికారి ఎం .నాగేశ్వరా చారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలంలోని గుండ్లగూడెం పటేల్ గూడెం శ్రీనివాస్ పురం గ్రామాలకు వెళ్లే పాట బైపాస్ రోడ్డు గుంతల మయంగా మారిందని, మరమ్మతులు చేపట్టాలని కోరుతూ సోమవారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి సోమవారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పటేల్ గూడెం సర్పంచ్ పులగం పద్మ యాదిరెడ్డి, నాయకులు గ్యార రమేష్ ,అశోక్ ,జాంగిర్ ,మైపాల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



పేద ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

నవతెలంగాణ-రాజాపేట

భారత దేశంలో పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ఆ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పుట్టగూడెం, కొండ్రెడ్డి చెరువు,మొల్ల గూడెం,పాముకుంట,నర్సపూర్,బేగం పేట,గ్రామల్లో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మా ఫౌండేషన్ ద్వారా వాటర్ క్యాన్లు అందజేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మళ్ళీ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పెంటయ్య గౌడ్ ,సిలువేరు బాలరాజు, ఎర్రోళ్ల బాబు ,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, యూత్ అధ్యక్షులు డొంకెన భాస్కర్, అంజిరెడ్డి,భూపతి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీఏ సభ్యులు కృష్ణ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యాదాద్రి భువనగిరి ఆర్టీఏ మెంబర్, స్పందన ఫౌండేషన్ చైర్మెన్ పంతం కృష్ణ జన్మదిన వేడుకలను సోమవారంఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నిర్వహించారు.శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూల శ్రవణ్, సెక్రెటరీ జనరల్ కుండే సంపత్, రామకృష్ణ, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

టీపీయూఎస్ మండలాధ్యక్షునిగా బిట్టు హరీష్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలోని అనంతారం క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణప్రయివేట్ ఉద్యోగుల సంఘం(టీపీయూఎస్) సమావేశంలో ఆ సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని దూపహాడ్ గ్రామానికి చెందిన బిట్టు హరీష్‌ను నియమిస్తూ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండు రాంబాబుగౌడ్ సోమవారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన హరీష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా నియమించిన జిల్లా అధ్యక్షునికి, సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ ప్రొప్రైటర్స్ చెన్ను సుదర్శన్‌రెడ్డి, జడ అభినవ్, లక్ష్మీనారాయణ, సంఘం సభ్యులు భీంపల్లి ప్రవీణ్, ఒగ్గుకిరణ్, బొలిశెట్టి వీరబాబు, శివ, శంకరయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యలక్ష్మిని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతల సంక్షేమానికై ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్యలక్ష్మీ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ కోరారు.సోమవారం స్థానిక 45వ వార్డులోని నవతట్రాన్స్‌పోర్టు అంగన్వాడీకేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.గర్భిణులు, బాలింతలు సరైన పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, అంగన్వాడీ టీచర్ పెద్దిరెడ్డి మల్లేశ్వరి,గర్భిణులు,బాలింతలు కావేరి,స్వరూప, త్రివేణి, నాగేశ్వరి, సంఘవి,మృదుల, దివ్య, నవనీత, శ్రీలక్ష్మి, మానస, బీఆర్ఎస్ నాయకులు సంగిశెట్టి వెంకటేష్, మృదులాగర్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా టెన్త్' పరీక్షలు

నవతెలంగాణ-చివ్వెంల

పదవ తరగతి పరీక్ష ఐదవరోజు సోమవారం ప్రశాంతంగా జరిగాయి.మండలంలోని చివ్వెంల పరీక్షాకేంద్రాన్ని స్టేట్‌అబ్జర్వర్ రమణకుమార్, సీపీఓ వెంకటేశ్వర్లు సందర్శించారు.తిరుమలగిరి పాఠశాలను సీపీఓ వెంకటేశ్వర్లు సందర్శించి పరీక్షాకేంద్రాన్ని పరిశీలించారన్నారు.పదోతరగతి పరీక్షలు రాసేందుకు చివ్వెంల 280, తిరుమలగిరి 129 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు.రెండు పరీక్షాకేంద్రాలలో విద్యార్థులందరూ పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ గోపాల్‌రావు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- రాజాపేట

పట్టణ కేంద్రానికి చెందిన కాకర్ల ఐలయ్య, చెన్నూరు ఆగయ్య ఇటీవల నా ఆరోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి సోమవారం గొంగిడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రెండు కుటుంబాలకు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కాకల్ల ఉపేందర్, సందిల భాస్కర్ గౌడ్, రేగు సిద్ధులు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

టీడీపీ కార్యాలయానికి స్థలం కేటాయించాలని వినతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

టీడీపీ జిల్లా కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వర చారికి ఆ పార్టీనాయకులు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ జిల్లా నాయకులు ఎలిమినేటి సుధాకర్ రెడ్డి, సుర కంటి జంగారెడ్డి, మండల అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్, నాయకులు కల్లూరి నవీన్ కుమార్, రేగు బీరప్ప, పెద్దింటి కొండల్ రెడ్డి, ఎన బోయిన కనకరాజు, మీసాల నరసింహ, బైరు లక్ష్మయ్య లక్ష్మారెడ్డి, భరత్ భూషణ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ విడుదల చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం ి 244వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు చల్లూరి చిన్న పోచయ్య, ఎలగందులశ్రీనివాస్ శ్యామల భాస్కర్, తుంగబాలరాజు, గణపురంనర్సింహులు, నేరాళ్లభద్రయ్య, కలకుంట్లకొమురయ్య, గోళికిరణ్ ,బొమ్మనరేష్, బల్లనరహరి ,కటకంనగేష్ , గోట్టిపాములశ్రీనివాస్, కటకంగణేష్ గుర్రంసిద్దిరాములు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రవణ్ ,ఎంపీటీసీ రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ ప్రవీణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ పాస్ నిర్మాణం పూర్తి చేయాలని ర్యాలీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పట్టణ కేంద్రంలోని రైల్వే గేట్ వద్ద అసంపూర్తి గా నిలిచిపోయిన రైల్వే అండర్ నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో రైల్వే గేట్ రిలే నిరాహార దీక్ష నుండి పురపాలక సంఘం కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ దీక్ష 11వ రోజు చేరుకుంది. సముద్రాల కల్పన, చింతకింది కీర్తి, పబ్బోజు విజయ, గంధమల్ల రమాదేవి దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో బడుగు జహంగీర్,వార్డు కౌన్సిలర్ సంఘు భూపతి, తోట మల్లయ్య, తోట వెంకటయ్యతదితరులు పాల్గొన్నారు.

ఎయిమ్స్ భవన నిర్మాణపనుల పరిశీలన

నవతెలంగాణ -బీబీనగర్

ఎయిమ్స్ భవననిర్మాణ పనులను సోమవారం మాజీ ఎంపీ బురనర్సయ్య గౌడ్ ఎయిమ్స్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎయిమ్స్ అభివృద్ధి కోసం వందల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు హరశంకర్ గౌడ్, పోట్టోళ్ళ శ్యాంగౌడ్, సురకంటి జంగరెడ్డి, నరోత్తం రెడ్డి పాల్గొన్నారు..

బడిబాట ద్వారా పిల్లలను బడుల్లో చేర్పించాలి

కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



బడిబాట కార్యక్రమం ద్వారా 5ఏండ్లు పైబడిన పిల్లలను బడుల్లో చేర్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కాన్ఫరెన్స్ హాలులో విద్యా శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులతో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి బడిబాట కార్యక్రమం ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి సంవత్సరం జూన్ మొదటి వారంలో పాఠశాలలు ప్రారంభం అయ్యేటప్పుడు నిర్వహించే బడి బాట కార్యక్రమాన్ని ఈ సంవత్సరం ఇప్పుడే మొదలు పెట్టాలని, ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలు, ఐసిడిఎస్ సిబ్బంది సహాయంతో 5 ఏండ్లు పైబడిన పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించాలని కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ మన ఊరి మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో గ్రామసభలు, మహిళా సమాఖ్య సమావేశాలు, స్కూల్ మేనేజ్మెంట్ తల్లిదండ్రుల కమిటీ సమావేశాల ద్వారా వివరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి హెచ్ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మందడి ఉపేందర్రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా వెనుకబడి తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా ఎస్ సి అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా లేబర్ ఆఫీసర్ సయ్యద్ వాయిజుద్దీన్, మున్సిపల్ కమిషనర్లు నాగిరెడ్డి, భాస్కర్రెడ్డి, జిల్లా బాల రక్షక అధికారి సైదులు, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి జోసెఫ్ పాల్గొన్నారు.

పూలే ఆశయాలను కొనసాగించాలి

నవతెలంగాణ - భువనగిరి



సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు యువత కృషి చేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు తంగెళ్ళపల్లి రవికుమార్ కోరారు. సోమవారం స్థానిక జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద టీషర్ట్‌లను ఆవిష్కరించారు. అనంతరం భువనగిరి రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ, పట్టణ పురవీధుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వందల సంవత్సరాల క్రితం మహాత్మా జ్యోతిరావు పూలే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఈనెల 11 నిర్వహించే జయంతి ఉత్సవాన్నిజయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల సమన్వయ కమిటీ కన్వీనర్ మాటూరి అశోక్, రాష్ట్ర కమిటీ కో- కన్వీనర్ మిర్యాల శ్రీనివాస్,కో-ఆర్డినేటర్ జూకంటి ప్రవీణ్, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కంచనపల్లి నర్సింగరావు, కో-కన్వీనర్లు కొడారి వెంకటేష్, రావుల రాజు, కొలుపుల వివేకానంద, కొత్త నర్సింహ స్వామి, బాలరాజు పాల్గొన్నారు

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా గుండ్ల స్వామి.

నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణ ప్రభుత్వం యాదగిరిగుట్టకు చెందిన గుండ్ల స్వామిని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకం చేసింది.గుడ్ల. స్వామి 1996 సంవత్సరం నుండి భువనగిరి కోర్టులో న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్నారు .

బైకును ఢీ కొట్టిన టిప్పర్

- వ్యక్తి మృతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్




బైకును టిప్పర్ ఢీ కొట్టడంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని హనుమపురం పరిధిలో ఫంక్షన్ హాల్ వద్ద సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు వివరాల ప్రకారం... బొమ్మలరామారం మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన తుమ్మల భాస్కర్ (36) వెల్డర్‌గా పనిచేస్తున్నాడు. భాస్కర్ బైక్ పై భువనగిరికి వెళ్లి, తన పనులు ముగించుకుని తిరిగి చౌదర్‌పల్లికి వెళ్తున్నాడు. మార్గమధ్యంలో హనుమాపురం (బస్టాండ్) ఫంక్షన్ హాల్ సమీపంలో బైక్‌ను మట్టి రవాణా చేస్తున్న టిప్పర్ ఢీకొట్టింది. దీంతో భాస్కర్ అక్కడికక్కడే మృతిచెందాడు. మట్టిని తరలిస్తున్న టిప్పర్, మట్టిని తరలించడానికి అనుమతులు ఉన్నాయా లేదా అనేది తెలియాల్సి ఉంది.. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అనాథ పేద పిల్లలకు చేయూతగా వాత్సల్య మిషన్

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహణ
- ఈ నెల 15 వరకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

పేదరికం, తల్లిదండ్రులు విడిచిపెట్టిన పిల్లలు నిరాదారం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు వైద్యానికి దూరం కాకూడదని ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మిషన్ అమలు చేస్తున్నాయి. ఈ పథకంలో అనాథ పిల్లలకు చేయూతనిస్తాయి. ఎటువంటి ఆదరణ లేక అభాగ్యులుగా మిగిలిన పిల్లలకు చేయూతనిచ్చేందుకు మిషన్ వాత్సల్య పథకం దోహదపడుతుంది. ఈ పథకం జీరో నుంచి 18 ఏళ్ల లోపు వయసు కలిగిన అర్హులైన వారికి రూ.4000 ఆర్థిక సహాయం అందిస్తారు.



అర్హత వివరాలు...

మిషన్ వాత్సల్య పథకం ద్వారా అర్హత పొందాలనుకునే విద్యార్థులు తల్లిదండ్రులను కోల్పోయిన వారై ఉండాలి. పాక్షిక అనాథలు అనగా తల్లి లేదా తండ్రి ఒక్కరే కలిగి ఉండడం. కుటుంబం వదిలిపెట్టిన పిల్లలు. తల్లిదండ్రులకు ప్రాణాంతక వ్యాధిన బారిన వారి పిల్లలు, తల్లిదండ్రులు శారీరక అసమర్థులుగా (ఏదైనా అంగవైకలం) ఉన్న దరఖాస్తు చేసుకోవచ్చు. బాల్య వివాహాలు ఇచ్చే విభారినపడిన పిల్లలు, కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన వారి పిల్లలు. ఇంటి నుంచి పారిపోయిన వచ్చిన బాల యాచకులు. పీఎం కేర్ ఫర్ చిల్డ్రన్స్ స్కీంలో లబ్ది బంధువుల పిల్లలు ఈ పథకానికి అర్హులుగా నిర్ణయించారు.

కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం

అనాథ ,పేద పిల్లలకు చేయూతనిచ్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ పథకంలో కేంద్ర ప్రభుత్వం 60శాతం వాటా అనగా 2400 రూపాయలు సమకూరుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా 40 శాతం అనగా 1600 రూపాయలను అందజేస్తుంది మొత్తం కలిపి 4 వేల రూపాయలు అర్హత పొందిన వారికి అందజేస్తారు.

వార్షిక ఆదాయ పరిమితుల వివరాలు

ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్న గ్రామీణ ప్రాంతాల కుటుంబాల వార్షిక ఆదాయం 72000 లోపు ఉండాలి, పట్టణ ప్రాంతాలు 96 వేలకు మించి ఉండరాదు. ఈ పథకంలో జె జె బోర్డ్,(2015) బాలల సంక్షేమ కమిటీ కోర్టు లిఖితపూర్వకంగా నమోదు చేసిన కారణాల ఆధారంగా అవసరాన్ని బట్టి స్పాన్సర్షిప్ ను పొడిగించవచ్చు. స్పాన్సర్షిప్ అందుకునే పిల్లలకు ఏదైనా వసతి గృహం బాలసదనంలో చేర్పించిన తర్వాత సహాయం నిలిపివేస్తారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల విషయంలో మినహా పాఠశాలకు వెళ్లే వారి హాజరు 30 రోజులకు పైగా సక్రమంగా లేదని తేలితే ఆర్థిక సహాయాన్ని తాత్కాలికగా నిలిపివేస్తారు.

మండల స్థాయి కమిటీల పరిశీలన

అంగన్వాడి కేంద్రాల ద్వారా సిడిపిఓ కార్యాలయానికి చెందిన అర్జీలను మండల కమిటీ పరిశీలిస్తుంది. ఆ కమిటీలు సభ్యులుగా తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, సిడిపిఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఉండి అర్హుల జాబితా వివరాలను పరిశీలిస్తారు. అర్హత కలిగి ఎంపిక చేయబడిన ప్రతి దరఖాస్తు పై కమిటీ సభ్యులందరూ సంతకాలు చేస్తారు మీటింగ్ మినిట్స్ తో పాటు ఎంపికైన దరఖాస్తులను జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారిక అధికారి కార్యాలయానికి అందజేస్తారు.

దరఖాస్తు చేయడానికి కావలసిన పత్రాలు...

వాస్తవ మిషన్ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థులు జనన, కుల, ఆదాయ, ధ్రువీకరణ పత్రాలను పొంది ఉండాలి. పిల్లల ఆధార్ కార్డు తల్లిదండ్రులు లేదా సంరక్షకుని ఆధార్ కార్డు రేషన్ కార్డు పాస్ ఫోటో స్టడీ సర్టిఫికెట్ పిల్లల వ్యక్తిగత బ్యాంకు ఖాతా, తల్లిదండ్రుల లేకపోతే సంరక్షకునితో కలిసిన జాయింట్ ఖాతా జిరాక్స్ పత్రాలను దరఖాస్తుకు జత చేయాలి.

ఈ నెల15 చివరి తేదీ...

మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి

మిషన్ వాత్సల్య పథకాన్ని అర్హత కలిగిన అనాథ పేద పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి తెలిపారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా పథకం పై విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు అంగన్వాడి కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. గడువు ముగిసిన తర్వాత మండల స్థాయి కమిటీ దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను గుర్తిస్తుందన్నారు.

గొర్రెల పంపిణీ కార్యక్రమంపై అవగాహన

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం యాదవ, కురుమ, గొల్ల లబ్దిదారులకు రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం గురించి అవగాహన కార్యక్రమాన్ని పశువైద్యాధికారి పరశురాములు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండో విడతలో భాగంగా మిగిలిన 275 యూనిట్లను తెలంగాణ ప్రభుత్వం ఏ క్షణమునైనా చేపట్టవచ్చు అని, లబ్దిదారులందరూ వారికి సంబంధించిన ఆధార్ కార్డు, బ్యాంకు డీటెయిల్స్, కుల ధ్రువీకరణ పత్రం, తప్పనిసరిగా ఇవ్వాలని లబ్దిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్య నాయక్, ఎంపీడీవో మసూద్ షరీఫ్, ఎమ్మార్వో రఘు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొత్త మర్రెడ్డి, ఎంపీటీసీ పేర్ల లింగయ్య యాదవ్, సహాయ పశు వైద్యాధికారి రామకోటి, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి అండేకార్ రాజీనామా



నవతెలంగాణ-చింతపల్లి

బీజేపీ సభ్యత్వానికి అండేకార్ వెంకటేష్ సోమవారం రాజీనామా చేశారు. చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన అండేకార్ వెంకటేష్ పార్టీ కార్యకలాపాలకు ఆకర్షితుడై బీజేపీలో 2019లో చేరి ఎన్నో చురుకైన కార్యక్రమాలు చేశానని, కొన్ని అనివార్య కారణాలవల్ల, పార్టీలో ఉండలేకపోతున్నానని పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశానని తెలిపాడు.

శారదమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం మేటి చందాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త శారదమ్మ మృతి చెందారు. సోమవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి శారదమ్మ కుమారుడు రఘును పరామర్శించి, కుటుంబానికి అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సరిత నగేష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు అశోక్, యాదగిరి, రమేష్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దారుగా ఆంజనేయులు

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి మండలానికి నూతన తహసీల్దారుగా అంబటి ఆంజనేయులు సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈయన పెద్ద అడిశర్లపల్లి మండలం నుండి నాంపల్లికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ చిలుకూరి లాల్ బహదూర్ బదిలీపై పెద్దఅడిశర్లపల్లికి వెళ్లారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

నవతెలంగాణ-మర్రిగూడ

మండలం కొండూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలకు పౌష్టికాహారం, హెల్త్ బేబీ, ఇమ్యునైజేషన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం నరసమ్మ మాధవరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ శోభ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991- 1992లో పదో తరగతి చదివిన విద్యార్థులు స్థానిక పాఠశాలలో సోమవారం ఒకే వేదికపై చేరుకుని సందడి చేశారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు యోగాక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సహపంక్తి భోజనాలు చేసి, సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు తమవంతు సహకారాన్ని అందిస్తామన్నారు. పాఠశాలలో మంచినీటి ట్యాంకు నిర్మించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆనాటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్లు వీరేశం, దోసపాటి రాము, పెరుమాళ్ల సైదులు, వంటెపాక సైదులు, కల్యారి శ్రీనివాసులు, కంభం వెంకట్‌రెడ్డి, గుండు సత్యనారాయణ, అనురాధ, కరుణశ్రీ, రాంబాయి పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్


నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పట్టణంలోని డైట్ కళాశాల ఆవరణలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్ష కేంద్రంను సోమవారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల్లోని వసతులను పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

చూచిరాత కేంద్రాలుగా పరీక్షా కేంద్రాలు

- **అమలుకు నోచుకోని 144 సెక్షన్**

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడులో పదవ తరగతి పరీక్ష కేంద్రాలు చూచిరాత కేంద్రాలుగా మారుతున్న పట్టించుకునే దిక్కు లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం తమ పాఠశాల అత్యధిక స్థాయిలో ర్యాంకులు సాధించిందని గొప్పలు చెప్పుకొనేందుకు మాస్ కాపీంగును ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తుంది. నియంత్రించాల్సిన విద్యాధికారులు, పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్య, రెవిన్యూ శాఖల అధికారులతో పర్యవేక్షణ, 144 సెక్షన్‌తో పాటు పలునిబంధనాలను విధిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ ప్రభుత్వం ఆదేశించిన ఆదేశాలు ప్రకటనలకే పరిమితమయ్యాయి తప్ప ఆచరణలో అమలు జరగకపోవడంతో తమ పిల్లల భవిష్యత్ ఏమవుతుందని తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు ప్రయివేట్ పాఠశాలల యజమానులు ఇచ్చే ముడుపులకు ఆశపడి పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించకుండా చెట్ల కింద కాపుల కాస్తున్నాడంతో ప్రైవేట్ పాఠశాలల యజమానులు తమ పాఠశాల విద్యార్థులకు ఉత్తమమైన ఫలితాలు తెచ్చుకునేందుకు పరీక్ష కేంద్రాలను చూచిరాత కేంద్రాలుగా మార్చేందుకు యజమానులు చేస్తున్న వైనం సోమవారం నవతెలంగాణకు చిక్కింది. వివరాల్లోకి వెళ్తే మునుగోడు మండలంలో మొత్తం 367 మంది పదవ తరగతి విద్యార్థులు ఉండగా రెండు పరీక్ష కేంద్రాలను ఎంపిక చేసుకోగా అందులో ఒకటి ప్రైయివేట్ పాఠశాల, మరొకటి ప్రభుత్వ పాఠశాల కావడంతో ప్రైవేట్ పాఠశాల యజమాన్యం వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు ఉత్తమమైన ఫలితాలు సాధించేందుకు అడ్డదారులను తొక్కుతున్నారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన యజమాన్యం విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రైవేట్ పాఠశాలలోని పరీక్ష కేంద్రంలో పడిన విద్యార్థులకు అన్ని విధాలుగా అనువుగా ఉండగా ప్రభుత్వ పాఠశాలలో పడిన విద్యార్థులకు సైతం ఉత్తమమైన ఫలితాలు సాధించాలని లక్ష్యంతో ఆ ప్రైవేట్ పాఠశాల యజమాన్యం చూచిరాతలను ప్రోత్సహిస్తూ పడరాని పాట్లు పడుతున్నప్పటికీ పట్టించుకోవాల్సిన పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరించడం గమనార్హం. ప్రైవేట్ పాఠశాలలు తొక్కే అడ్డదారులకు ఉత్తమమైన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి మాస్ కాపీ చేసేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మాస్ కాపుకి పాల్పడితే చర్యలు

కే.నరసింహ (ఎంఈఓ మునుగోడు)

పరీక్ష నిబంధనలు ఉల్లంఘించి మాస్ కాపీ చేసేందుకు విద్యార్థులను ప్రోత్సహిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ పరీక్ష నిబంధనలను ఉల్లంఘిస్తే ఇంతటి వారినైనా సహించేది లేదు. మాస్ కాపీ జరిగినట్లు తమ దృష్టికి రాలేదు. వచ్చినట్లయితే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తా.

ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నాం

సతీష్‌రెడ్డి (ఎస్సై మునుగోడు)

పరీక్ష కేంద్రాలలో ఎలాంటి పేపర్ లీకు, చూచిరాతలకు అవకాశం లేకుండా ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తూనే ఉన్నాం. అధికారుల కన్ను కప్పి ఎవరైనా మాస్ కాపీని ప్రోత్సహిస్తే చట్టపరమైన కేసులు నమోదు చేస్తాం.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి భగ్నం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సోమవారం యువజన కాంగ్రెస్ చేపట్టిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిని పోలీసులు భగ్నం చేశారు. భారీకేడ్లను ఏర్పాటు చేసి ఎవరిని ముట్టడి చేయకుండా అడ్డుకొని పోలీసులు యూత్ కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో నల్లగొండ పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు గిల్లి నాగరాజు, పాదం అనిల్‌కుమార్, శివ, ఉదయ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

కేతపల్లి : ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ధర్నాలకు, వారిని ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని కేతపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాసులు అన్నారు. 10వతరగతి పేపర్ లీకేజీ వ్యవహారం పట్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లను ముట్టడిలో భాగంగా కేతపల్లి మండల పోలీస్ స్టేషన్‌లో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జటంగి వెంకట్, నరసయ్య యాదవ్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుల జటంగి సవికుమార్, మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేట బొజ్జ చంటి, పల్లె మహేష్, పల్లె క్రిష్ణప్రసాద్ ఉన్నారు.

నకిరేకల్ : యూత్ కాంగ్రెస్ నాయకుల ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం అప్రజాస్వామికమని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ విమర్శించారు. సోమవారం టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీల నిరసనకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పిలుపులో భాగంగా నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి కార్యక్రమం జరగకుండా ముందస్తుగా యూత్ కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నాయకులను పరామర్శించిన రవీందర్ విలేకరులతో మాట్లాడారు. యూత్ కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడం వారి స్వేచ్ఛను హరించడమేనన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నూకల రఘునందన్‌రెడ్డి, ఎండి యూసుఫ్, బీరువోలు ఉపేందర్‌రెడ్డి ఉన్నారు.

దేవరకొండ : యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిలో భాగంగా సోమవారం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరి కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడికి యత్నించారు.ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసులు, ఎస్సై సతీష్‌లు వెంబడిస్తుండగా వారి నుండి తప్పించుకునే క్రమంలో కాలుజారి క్రింద పడగా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణకు గాయాలయ్యాయి. అనంతరం దేవరకొండ డీఎస్పీ నాగేశ్వరరావు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కో ర్ర రామ్ సింగ్ నాయక్ ,కో ర్ర నాగరాజు, సుజిత్ కుమార్, వి. రమేష్ నాయక్ ,కే. రమేష్ నాయక్, ముక్కు రోజు రాజు ,నాగేష్ ,సుభాష్ ,నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : టీఎస్పీఎస్సీ, పదవ తరగతి ప్రశ్నాపత్రాలు లీకేజీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను నిరసిస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. మండల కేంద్రం నుండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి వెళ్తున్నారని ముందస్తు సమాచారంతో మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులను ముందస్తు చేయడం జరిగిందని ఎస్సై హరిబాబు తెలిపారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పెన్షనర్ల సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పెన్షన్ దారుల సంఘం నాయకులు మాట్లాడుతూ 2018 పీఆర్‌సీతో సంతోషపడినప్పటికీ గత నాలుగు సంవత్సరాలుగా మిగిలిన సమస్యల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడంతో పాటు కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని ఆరోపించారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ పునరుద్ధరించుట, రైల్వేలో వయోవృద్ధులకు రాయితీలు కల్పించాలని ప్రధానమంత్రికి ప్రతి జిల్లా నుండి మెమొరండంను అందజేయడం జరిగిందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆల్ ఇండియా పెన్షనర్స్ ఫెడరేషన్ డీ. సుధాకర్, జిల్లా అసోసియేట్ ఉపాధ్యక్షులు బీ. మోహన్‌రావు, జిల్లా జనరల్ సెక్రెటరీ జెల్ల శ్రీశైలం, ఆంజనేయులు యుగంధర్‌రెడ్డి, కృష్ణయ్య హుస్సేన్, నారాయణరెడ్డి, యాదగిరిరెడ్డి, శంకర్‌రెడ్డి, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

నల్లగొండ మున్సిపాలిటీ 08 వార్డ్ ద్వారకా నగర్‌కి చెందిన చిందాల రంజాన్ బి అనారోగ్యంతో మరణించారు. సోమవారం ఆమె దశదిన కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ హాజరై చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 8 వార్డ్ బీసీ సెల్ అధ్యక్షులు నాగిళ్ళ యాదయ్య పాల్గొన్నారు.

ఇంటి స్థలాల కోసం కలెక్టరేట్ ముందు ధర్నా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఇండ్లు లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి ఆరు లక్షల నగదు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లొడంగి శ్రవణ్ యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇంటి నిర్మాణం కోసం ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని, స్థలం లేనివారి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలనీ, 55 ఏళ్ళ నిండిన వ్యవసాయ కూలీలకు నెలకు 5000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా కార్యదర్శి బోలుగురి నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంగళయ్య, సిహెచ్. ఊశయ్య, రామకోటి, భారీలు, కాగితపు వెంకన్న, ఉప్పునూతల రమేష్, బొలుగురి లింగయ్య, భీమనపల్లి రమేష్,ఎస్కే. షరీఫ్, వల్లపు వెంకటయ్య, రామావత్ శీను, తలారి ముత్తయ్య, వల్లపు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

పరీక్షకు వంద శాతం హాజరు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండల కేంద్రంలో సోమవారం జరిగిన ఫిజికల్, బయోలాజికల్ సైన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. స్థానికంగా ఉన్న మూడు పరీక్ష కేంద్రాల్లో 513 మంది విద్యార్థులు హాజరై పరీక్ష వ్రాశారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రంలో 153 మంది, న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ కేంద్రంలో 180 మంది, గ్రీన్ గ్రోవ్ పాఠశాలలోని కేంద్రంలో 200 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు అధికారులు తెలిపారు.

ఇష్టానుసారంగా విస్తరణ పనులు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రధాన రహదారి విస్తరణ పనులను స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికార దర్పంతో ఇష్టానుసారంగా విస్తరణ పనులను చేయిస్తున్నాడని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విస్తరణ పనుల్లో భాగంగా డ్రైయినేజీ నిర్మాణం వరదలు వచ్చే ప్రదేశంలో మూడు ఫీట్లు అవసరం లేని చోట్ల ఐదు ఫీట్లు నిర్మిస్తున్న పరిస్థితి ఉందన్నారు. రోడ్డు మధ్య నుండి కొన్నిచోట్ల 52 ఫీట్లు, మరికొన్నిచోట్ల 48 ఫీట్లు తీసుకుంటూ కొంతమందికి అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమి అన్యాయమని ప్రశ్నించిన వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తున్న పరిస్థితి ఉందన్నారు. గత ఎమ్మెల్యే ప్రజలను పలు ఇబ్బందులకు గురి చేస్తుంటే జనాలు అధికారం నుండి తప్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదే పని ప్రస్తుత ఎమ్మెల్యే చేస్తున్నారని వారిని కూడా ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఇద్దరి ఆధిపత్యపోర్‌లో నియోజకవర్గ ప్రజలు నలిగిపోతున్నారని ఇద్దరూ ఒకే గూటి పక్షులని, ఇలాగే వ్యవవరిస్తే ఇద్దరికీ రాజకీయ సన్యాసం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితునికి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మండల పురం గ్రామానికి చెందిన దండి రఘు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. సోమవారం బీఆర్ఎస్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు బాధితున్ని పరామర్శించి యోక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గ్రామ బీజీఆర్ సైన్యం యువత సాయితేజ, శంకర్, రాజు, చంటి, అనీల్, సంతోష్, సంపత్, సందీప్, బాబు, మహేష్, మధు, మురళి, శివ, పరమేష్, శ్రవణ్, నరేందర్, నవీన్, శివ, అజయ్, శ్రీను, కర్నాకర్ ఉన్నారు.

రాంచందర్ నాయక్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మెన్, ఆల్ ఇండియా బంజార సేవ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ రాంచందర్ నాయక్ జన్మదిన వేడుక మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజార సేవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కెతావత్ భిక్షానాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి ,మండల రైతు సంఘం అధ్యక్షుడు పగడాల పెద్ది రాజు,మార్కెట్ డైరెక్టర్ బుడిద హరికృష్ణ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నాసర్‌రెడ్డి , గ్రామ పార్టీ అధ్యక్షుడు అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సేవ్ ది చైల్డ్ సంస్థ సర్వే

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గల ఉన్నత ప్రాథమిక పాఠశాలలో విద్యా ప్రమాణాలు గురించి ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూ మెరసిలో భాగంగా విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంపొందించే విధంగా సేవ్ ది చైల్డ్ సంస్థ ప్రతినిది సంపత్ తల్లిదండ్రులతో పాఠశాల ఉపాధ్యాయులతో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాదం భిక్షపతి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, వనజ, శ్రీదేవి, భవిత ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత, ఎస్ఎంసీ చైర్మెన్ గోలి భాస్కర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీ పరిధి గుబిలి కాలనీలో సర్పంచ్ వెంకటరమణ చౌదరి (బాబి) ఆధ్వర్యంలో సోమవారం ముస్లిం మహిళలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. 50 కుటుంబాలకు 10 కేజీల బియ్యం, రూ.300 నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ రంజాన్ ఉపవాస దీక్షలను క్రమశిక్షణతో, భక్తి, శ్రద్దలతో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.షోయబ్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

నకిరేకల్ పట్టణవాసికి కార్యదర్శి పదవి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీలో డ్రైవర్‌గా పనిచేస్తున్న కదిరే సైదులును భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర మున్సిపాలిటీల కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ మున్సిపాలిటీల రాష్ట్ర అధ్యక్షులు సిలువేరు ప్రభాకర్ నియామక పత్రాన్ని అందజేశారు.

హాస్పిటల్ పనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో నిర్మిస్తున్న 100 పడకల హాస్పిటల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికారులకు సూచించారు. రూ.32 కోట్లతో నిర్మిస్తున్న 100 పడకల హాస్పిటల్ నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే చిరుమర్తి పరిశీలించారు. గడువులోపు పనులు నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రైతు ఏడుపు రాజ్యానికి చేటు

- టీపీసీసీ ప్రతినిధి దుబ్బాక నరసింహారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



రైతు ఏడ్చిన రాజ్యం... ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడదని, అది రాజ్యానికి మంచిది కాదని టీపీసీసీ ప్రతినిధి దుబ్బాక నరసింహారెడ్డి అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని, ఐకెపి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా తరలివచ్చిన రైతులతో కలిసి సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో రైతుల గోస తప్ప సంతోష పడ్డ దాఖలాలు ఎక్కడా లేవన్నారు. ఓ పక్క రైతులు ఇబ్బందులు పడుతూ ఉంటే బీఆర్ఎస్ నాయకులు ఆత్మీయ సమ్మేళనాలు చేసుకుంటున్నారని విమర్శించారు. ధాన్యాన్ని కొనకుండా కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తూ రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదచెందారు. ఐకేపీ కేంద్రాలను ప్రారంభించాలని కేసీఆర్ చెప్పినా తేమ యంత్రాలు, తదితర పరికరాలు అందుబాటులో లేవని చెప్పి ఇంకా 15 రోజుల దాకా ధాన్యాన్ని కొనకుండా ఆపే పరిస్థితి దాపురించిందని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని, మధ్య దళారులను అరికట్టాలని, వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులకు పదివేల తక్షణ సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నల్లగొండలో మొదలైన ఆందోళన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్వీ. యాదవ్, టీజేఎస్ నేత పన్నాల గోపాల్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పర్వతాలు, దుడుగు లక్ష్మీనారాయణ, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేష్, అల్లి సుభాష్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో బాలుడు మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

అనుమానాస్పద స్థితిలో బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు కాలనీకి చెందిన ఎండీ.సయ్యద్ మొదటి భార్య కుమారుడు ఎండీ. సిరాజ్, రెండో భార్య కుమారుడు ఎండీ.రెహన్ (12) ఆదివారం మధ్యాహ్నం సరదాగా మండలంలోని చిల్లాపురం కాల్వ వద్దకు ఈతకు వెళ్లారు. సాయంత్రం సిరాజ్ ఒక్కడే ఇంటికి వచ్చి తమ్ముడు కనిపించడం లేదని తల్లిదండ్రులకు చెప్పారు. వెంటనే తల్లిదండ్రులు కాల్వ వెంబడి రాత్రంతా వెతికారు. సోమవారం తెల్లవారుజామున కాలువలో రేహాన్ శవమై కనిపించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి సిరాజును విచారిస్తున్నారు.

షష్టిపూర్తి వేడుకల్లో..ఎమ్మెల్యే

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన పురోహితులు పాల గణపతి శర్మ రమాదేవిల షష్టిపూర్తి మహోత్సవ వేడుకల్లో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయకులు ముఖ్య అతిథులు హాజరై దపతుల ఇద్దరికీ పూల దండ వేసి శాలువాతో ఘనంగా సన్మానిచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్‌రెడ్డి, నాయిని మాధవరెడ్డి, ఎలిమినేటి సాయి, బొడ్డుపల్లి శంకర్, ఉపసర్పంచ్ గంధం సురేష్, శీను తులసిరామ్, ధనంజయ ,తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ యాత్రకు సంఘీభావం

నవతెలంగాణ-చిట్యాలటౌన్ : నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామానికి చెందిన యేసయ్య నకిరేకల్ నుండి హైదరాబాద్ వరకు చేపట్టిన సైకిల్ యాత్ర చిట్యాల పట్టణానికి చేరుకోవడంతో బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. దేశానికి ప్రధానమంత్రి కేసీఆర్ కావాలని, రాష్ట్రంలో సచివాలయానికి అంబెడ్కర్ పేరు కేసీఆర్ పెట్టారు. అలాగే పార్లమెంట్‌కు కూడా అంబెడ్కర్ పేరును పెడతారని, దళిత బందు పథకాన్ని ప్రవేశపెట్టినందుకు కేసీఆర్‌కు కృతజ్ఞతగా యేసయ్య సైకిల్ యాత్ర చేపట్టడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, మేండే సైదులు, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట బొందయ్య,ఏానున్నం లక్ష్మయ్య జిట్టా చంద్రకాంత్, రుద్రవరం యాదయ్య, దాసరి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో డెమో తనిఖీలు

మిర్యాలగూడ : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని మహేష్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో వైద్యంపై సీఎంఆర్ఎఫ్‌లో రూ.4.54లక్షలు స్వాహ పై నల్లగొండ జిల్లా వైద్యారోగ్యశాఖ మాస్ మీడియా ఆఫీసర్(డెమో)రవిశంకర్ సోమవారం తనిఖీ చేశారు. హాస్పటల్ లో ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిష్టర్లు, వైద్యమందించిన డాక్టర్ వివరాలు, వాడిన మందులు, ఏరఓగఆనఇకఇ చికిత్స పొందాలన్న అంశాలపై పత్రాలను పరిశీలించారు. సిఎంఆర్ఎఫ్ ముగ్గురు రోగులు వివరాలు, చిరునామాలను సేకరించారు. సిఎంఆర్ఎఫ్ మంజూరుకై ఏ ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తులను పంపారని ప్రశ్నించారు. మిర్యాలగూడ, హుజూర్ నగర్ ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ద్వారా పంపారా అనే విషయాన్ని విచారించగా సంబంధిత నకిలీ రోగుల బిల్లులు పంపలేదని తెలిసింది. మీరే ఎమ్మెల్యే సంతకం ఫోర్జరీ చేసి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. మొత్తం ఏ ఎమ్మెల్యే సంతకం ఫోర్జరీ చేసి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. స్వాహా విషయం బయట పడిన అనంతరం విచారణ చేస్తున్న సిసిఎస్ పోలీసులు వివరాలు పంపాల్సిన దిగి వైద్యారోగ్య శాఖను ఆదేశించగా మిర్యాలగూడ డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కె.రవి విచారణ చేసి నివేదించారు. తిరిగి నేడు డెమో విచారణ జరిపారు. మరోసారి జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి తనిఖీ చేసి నివేదిక సమర్పించ నున్నారని తెలిసింది.



చలివేంద్ర ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలో ఎండాకాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని రైతు బంధు మండల అధ్యక్షులు కేసాని లింగారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సాగర్ రోడ్‌లో వ్యవసాయ మార్కెట్ ఎదురుగా శ్రీ సాయి స్టోన్ క్రషర్ మిల్, మహాలక్ష్మి స్టోన్ క్రషర్ మిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, జైపాల్ రెడ్డి, వార్డు సభ్యులు శ్రీను, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరం

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరం కొనసాగుతుంది. పట్టణంలోని ప్రకాష్ నగర్ బంగారుగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా రెండు విభాగాలుగా విభజించి అందులోనూ వార్డుల వారీగా విభజించి కంటి వెలుగు శిబిరం నిర్వహిస్తున్నారు. పట్టణంలో ఇప్పటివరకు 14 వార్డుల్లో కంటి వెలుగు పూర్తయింది. బంగారుగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కొనసాగుతున్న కంటి వెలుగు టీం ఏ పరిధిలో ప్రస్తుతం శాంతినగర్ 28 వార్డులో ముమ్మరంగా సాగుతుంది. ఈ వార్డులో 1,212 మందికి వైద్య సేవలు అందించాలని లక్ష్యం పెట్టుకోగా సోమవారం నాటికి 850 మందికి వైద్య సేవలు అందించారు. ప్రతిరోజు 200 నుంచి 300 మందికి వైద్య సేవలు అందిస్తున్నారు. ఈనెల 12 వరకు ఈ వార్డులో కంటి వెలుగు శిబిరం కొనసాగుతుంది. గడువు నాటికి లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు స్థానిక కౌన్సిలర్ సాదేఖా బేగం ఖాదర్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కంటి వెలుగుపై విస్తృత ప్రచారం చేస్తున్నారు వారి అవగాహన కల్పించి వైద్య పరీక్షలు పొందేలా చైతన్య పరుస్తున్నారు. దీంతో కంటి వెలుగు వద్ద ప్రతిరోజు వందలాదిమంది వైద్య సేవలు పొందుతున్నారు. కంటి వెలుగు శిబిరం ముమ్మరంగా పారదర్శకంగా కొనసాగుతుంది. ఈ శిబిరంలో డాక్టర్ ఏ ఎం. వైష్ణవి, పీఎంఓ ఎండీ. జాఫర్ పీహెచ్ఎన్ఓ శారదకుమారి, డీఈఓ పీ. సంజన ఆధ్వర్యంలో వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కే.సంధ్యారాణి, శోభారాణి ఆశాలు నాగమణి, జోష్న, జ్యోతి ఉమా, సుభాషిని, ఆర్పీలు ప్రసన్న, సరిత పాల్గొన్నారు.